


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 28 మే 2025 | 12 పేజీలు


## హత్య కేసులో నిందితుల అరెస్ట్

- భూ వివాదంలో మహిళ హత్య
- రౌడి షీటర్,ప్రోత్సాహించిన తల్లి అరెస్ట్, రిమాండ్‌కి తరలింపు
- హత్య చేయడానికి ఉపయోగించిన కత్తి, మొబైల్ ఫోన్ స్వాధీనం

2లో

సూర్య చందుర్తి



## ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి





సూర్య కరీంనగర్ ప్రతినిధి

- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
- పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా
- అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

2లో

## దేశంలో వందేళ్ల పార్టీ ఏదైనా ఉందంటే అది సీపీఐ ఒక్కటే

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

దేశంలో వందేళ్ల పార్టీ ఏదైనా ఉందంటే అది సీపీఐ ఒక్కటే నని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ కరీంనగర్ జిల్లా 23వ మహాసభలు కరీంనగర్ లోని మధు గార్డెన్ లో ఘనంగా ప్రారంభ మయ్యాయి. ప్రారంభ సూచికగా ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ వేముల వెంక`ట్రాజం ఆవిష్కరించారు. నిత్యం ప్రజా సమ స్యల పరిష్కారం కోసం, సమాజ అభివృద్ధి కోసం,అనేక ప్రజా ఉద్యమాల్లో అసువులు బాసిన అమరవీరుల స్మారకార్థం ఏర్పాటు చేసిన అమరుల స్మారక స్థూపం చిహ్నాన్ని సిపిఐ సీనియర్ నాయకులు శ్రీరాముల రామచంద్రం ప్రారంభించారు. అమర వీరులకు రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి నివాళ్ళ ర్పించారు.ప్రారంభ సభకు మర్రి వెంకటస్వామి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, 2లో




## కొండగట్టు అంజన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు

- వై జంక్షన్ వద్ద వాహనాలతో భారీగా ట్రాఫిక్ జామ్

సూర్య మల్యాల

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది . వేసవి సెలవు కావడంతో సోమవారం కొండగట్టు గుట్టపై రాత్రి బస చేసి భక్తులు తెల్ల జామున నుంచి స్వామివారి దర్శనానికి క్యూ లైన్‌లో బారులు తీరారు .అనంతరం స్వామివారిని దర్శించుకుని(మిగతా 2లో)



## సీజనల్ వ్యాధులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి

- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి

వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదేశించారు. మంగళ వారం స్థానిక ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధ్యక్షతన కీటక జనిత, సీజనల్ వ్యాధులపై, వివిధ శాఖల అధికారులతో సమావేశం (మిగతా 2లో)



# దేశంలో వందేళ్ల పార్టీ ఏదైనా ఉందంటే అది సీపీఐ ఒక్కటే

**(మొదటి పేజీ తరువాయి)**

జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ లు హాజరయ్యారు.ప్రారంభ సభలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దేశంలో వందేళ్ల పార్టీ ఏదైనా ఉందంటే అది సీపీఐ ఒక్కటేనని, దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ ఆవిర్భవించిందని,అందులో సోషలిస్ట్ లు,అభ్యుదయ వాదులు,జాతీయ వాదులు ఉండే వారు తప్ప అది రాజకీయ పార్టీ కాదని,స్వతంత్ర్యం తర్వాత అది రాజకీయ పార్టీగా రూపాంతరం చెందిందని, ఈ నాడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా అనాడు లేదని,ఆర్ ఎస్ ఎస్ ముసుగులో ఆ పార్టీ పుట్టిందని అన్నారు. ప్రజల పక్షాన నిలుస్తూ వందేళ్లుగా ప్రజా క్షేత్రంలో ఉండి ముందుకు వెళుతున్న క్రమంలో పార్టీని సంస్థాగతంగా నిర్మాణాన్ని పెంచుకోవడం కోసం ప్రతి గ్రామ శాఖ నుండి మండల, జిల్లా ,రాష్ట్ర,జాతీయ స్థాయి వరకు మహాసభలు జరుపుకుంటున్నామని ఆ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా 23 వ మహాసభ జరగడం శుభ పరిణామం అని సాంబశివరావు అన్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమం చీలిపోయిన తర్వాత అనేక వామపక్ష పార్టీలు పుట్టుకొచ్చినప్పటికీ వర్గ దోపిడీకి వ్యతిరేక శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని కమ్యూనిస్టుల దూరం చేసుకుని అధికారాన్ని పోగొట్టుకున్నామనే బాధలో బిఆర్ఎస్ ఉందని,బీజేపీని ఓడించేందుకు మాతో చేతులు కలిపి మునుగోడు లో బిఆర్ఎస్ గెలిచిన తర్వాత కేసీఆర్ మాట మార్చి అహంకారంతో విర్రవిగిపోయారని,కమ్యూనిస్టు పార్టీ గెలుపు ఓటములను శాసించే పార్టీ సిపిఐ అని,అందుకు ఉదాహరణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ను ఓడించడమే ప్రజలు చూసారనీ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సీపీఐ ఎంత కృషి చేసిందో ప్రజలకు తెలుసు,ప్రభుత్వ సముచిత కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి లేదని, కేసీఆర్ తమ్ముళ్ళే కాంగ్రెస్ పార్టీ వారన్నారు.స్థానిక సంస్థల్లో ఒంటరిగానైన పోటీ చేయాలని.కలిసి వచ్చి సీట్ల కేటాయింపులో అవగాహన చేసుకుంటే మంచిది లేదంటే మన సత్తా ఏంటే కూడా చూపించాలని సాంబశివరావు పిలుపునిచ్చారు.ఈ సభకు మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటరెడ్డి మాట్లాడుతూ చికాగో నగరంలో కార్మికులు తమ హక్కుల,పని గంటల తగ్గింపు కోసం పెద్ద ఎత్తున వీరోచితంగా పోరాటం చేసారనీ,ఆ మహత్తర పోరాటంలో అసువులు బాసిన కార్మికుల రక్తమునుండే ఎర్రజెండా పుట్టిందని,ప్రజల కోసం పుట్టిందే ఎర్రజెండా అని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కార్మిక హక్కులను హరించడానికి కుటీల ప్రయత్నం చేస్తుందని, కార్మిక సంస్కరణల పేరుతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడానికి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువస్తుందని, కార్మికులందరూ నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ పోరాటాలు నిర్వహించాలని, బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, విధానాలలో ప్రైవేటైజేషన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేయడానికి పూనుకుంటున్నదని, మతోన్మాదంతో,ఆర్ఎస్ఎస్ విధానాన్ని అమలు చేస్తూ కార్పోరేట్ బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తుందనందున కార్మికులంతా ఏకమై కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్,జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి,కొయ్యడ సృజన్ కుమార్,బోయిని అశోక్,అందె స్వామి, టేకుమల్ల సమ్మయ్య, కసిరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో

# కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకపాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసా య శాఖ కార్యాచరణ వంటి పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లా డుతూ గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యం వచ్చినా పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొను గోలు పూర్తి చేయడాన్ని ముఖ్యమంత్రి అభినంది ంచారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవ డంతో కొంత మంది రైతులు ఇబ్బందు ల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి గాను రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ అసత్య ప్రచారాలు బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికొట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. కొన్ని పత్రికల్లో జిల్లాలో వచ్చే అసత్య వార్తలపై సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై



ఉందని అన్నారు. గత 3 సంవత్స రాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచిం చారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాద`నలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు.వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబ`ాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తు లను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభ వాలను దృష్టిలో ఉంచుకొని మిగి లిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 2 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్దం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయ కుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇంది రమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నా రు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకు ండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు.తక్కువ ధరతో నాణ్యం ైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు.జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయా రు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అనా న్నరు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు

**(మొదటి పేజీ తరువాయి)**

మొక్కులు చెల్లించారు. భక్తుల రద్దీ ఎక్కువ ఉండడంతో వై జంక్షన్ వద్ద గల భారీగా వాహనాలు రావడంతో టాఫిక్ జామ్ అయ్యిం ది. దీంతో పోలీసులు పార్కింగ్ స్థలంలో వాహనాలను పార్క్ చేసేలా చర్యలు తీసుకున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లుగా సూపరింటెండెంట్ చంద్రశేఖర్ సునీల్ కుమార్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు


**CHANGE OF NAME**

I, VEMULA RAJENDHAR S/o VEMULA PULLAIAH, H.No. 8-78, Polasa Vill. Jagtial Rural Mdl. Jagtial Dist. TG holder of Passport No. J7171163 That I shall hence forth be known as VEMULA RAJENDHAR (New Name) VEMULA RAJENDER (Old Name)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసింది గా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటన దారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైము లతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## హత్య కేసులో నిందితుల అరెస్ట్

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల పరిధిలోని మహిళ హత్య కేసులో నిందితులను అరెస్టు చేశామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహష్ బి గితే ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చందుర్తి మండలనికి చెందిన బొల్లు మల్లవ్వ (57 )అను వారికి బొల్లు మనోజ్ (20)అనే వారికి గత కొంత కాలంగా భూమి విషయంలో గొడవలు జరుగగా ఎలాగైనా బొల్లు మల్లవ్వ అనే వారి అడ్డు తొలగించుకోవాలనే ఉద్దేశ్యంతో బొల్లు మనోజ్ తల్లి అయిన మోహినవ్వా,మల్లవ్వ ప్రోత్సాహంతో కక్ష్యపూరితంగా బొల్లు మనోజ్ మంగళవారం సాయంత్రం వ్యవసాయ పనులు పూర్తి చేసుకొని ఇంటికి వెళ్లే దారిలో చందుర్తి మండలం పెద్దమ్మ గుడి సమీప ంలో కొబ్బరి బొండాలు కొట్టే కత్తితో బొల్లు మల్లవ్వపై దాడికి పాల్పడి హత్య చేసి చందుర్తి పోలీస్ స్టేషన్లో లొంగిపోగా చందుర్తి పోలీసులు హత్య చేసిన బొల్లు మనోజ్ అతన్ని ప్రోత్సాహించిన తల్లి మోహినవ్వా లపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి హత్య కు ఉపయోగించిన కత్తి, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు.2023 సం.లో హత్య కేసులో, దొంగతనం, బెదిరింపులకు పాల్పడిన కేసులలో నిందుతుడిగా ఉన్న మనోజ్ ని గతంలో రెండు కేసులల్లో జువైనల్ హోమ్ కి, రెండు కేసులలో రిమాండ్ చేయడం జరిగిందని,పై కేసులు కోర్టులో ట్రయల్ నందు ఉన్నందున కోర్టు మానిటరింగ్ సిస్టం బలోపేతం చేసే తగరచు రివ్యూ చేస్తూ నింధితునికి శిక్షలు పడే విధంగా పోలీస్ శాఖ కృషి చేస్తుదన్నారు.పలు కేసులల్లో నిందుతుడిగా ఉండి ప్రజలను భయభ్రాంతు లకు గురి చేస్తున్న మనోజ్ అనే వ్యక్తి పై 2024 సంవత్సరంలో రౌడి షీట్ ఓపెన్ చేసి నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిదని పలు మార్లు చందుర్తి పోలీస్ వారి ఆధ్వర్యంలో సత్రవర్తనతో మెలగాలని పలు సార్లు కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.పాత కేసులల్లో నిందితు లుగా ఉండి తరచు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయాబ్రా ంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో రౌడి షీటర్స్ పై నిరంతరం నిఘా కఠినతరం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**

నిర్వహించడం జరిగింది. ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించడంతో పాటగా ప్రతిరోజు డ్రై డే పాటించాలని, కేవలం జ్వరాలనే కాకుండా ఇంటి పరిసరాలలో నీటిని నిలువలు ఏమైనా ఉన్నచో, వెంటనే తొలగించాలా ప్రజలను అవగాహన పరచాలని తెలిపారు వారానికి ఒకసారి సర్వే ఫలితాలను క్రోడీకరించి, తీసుకోవలసిన చర్యల గురించి నివేదికలు తయారు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు.లోతట్టు ప్రాంతాలు, వరదల వల్ల ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయే అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి, చేపట్టాల్సిన చర్యలు, ఈ .డి. డి. సమీపంలో ఉన్న గర్భిణులను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు చేర్చి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామ సెక్రెటరీలు మున్సిపల్ కమిషనర్ ఫాగింగ్ మిషన్స్ సిద్ధంగా ఉంచుకోవాలని, ఏమైన రిపేర్ ఉంటే వెంటనే చేయించాలని ఆదేశించారు. హాస్టల్స్ పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత గురించి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 296 ఫాగింగ్ మిషన్స్ , 336 హ్యాండ్ పంపులు ఉన్నాయని, అదే మాదిరిగా ఇప్పటివరకు 31 వేల ఆయిల్ బాల్స్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని గ్రామాలు పట్టణాలు వాటర్ ట్యాంక్స్ శుభ్రపరచడం, క్లోరినేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిషత్ సీఈవో మాట్లాడుతూ అన్ని మండలాలలో వివిధ శాఖలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. ప్రమోద్ కుమార్, ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ .శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్యాధికారులు, ఎం.పీ. వో.లు మున్సిపల్ కమిషనర్లు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 28 మే 2025




ప్రభుత్వ సొమ్ముతో కార్యాలయం కట్టితే

## ప్రోటోకాల్ పాటించారా?

**- ఫోటో కాల్ ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సీఎం ఫోటో ఉండాలి**

**- రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోలు పెడితే తప్పేంటి**

**- శాంతియుతంగా జరిగిన ర్యాలీపై బీఆర్ఎస్ నాయకులు దాడి**

**సూర్య,ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని పెట్టా లని శాంతియుతంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు సీఎం రేవంత్ రెడ్డి,తెలంగాణ తల్లి చిత్రపటాలని తీసుకొని వెళుతుంటే సిరిసిల్ల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నేతలు అడ్డుకునేందుకు యత్నించిన క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ ఏర్పడడం తో పోలీసులు లాటీ చార్జ్ చేయడం జరిగింద న్నారు.లాఠీచార్జిలో తమ కార్యకర్తలకు కూడా గాయాలయ్యాయి అన్నారు.బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తు న్నారు అని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీకి మరియు కేకే మహేందర్ రెడ్డి గారికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కుట్రలు చేస్తున్నారు.ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఏ పార్టీతో సంబంధం లేకుండా నిజమైన అర్హులకు అందిం చామని,ఉచిత బస్సు కార్యక్రమం, ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపు 2 లక్షల వరకు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఇలా ప్రతి ఒక్క కార్యక్రమాన్ని అమలు చేసు కుంటూ వెళ్తుంటే కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ లను ఇప్పించాల్సింది పోయి ప్రభు త్వంపై బిఆర్ఎస్ నాయ కుల లాగానే బీజేపీ నాయకులు బురదజల్లే ప్రయ త్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. ఇకనైనా ప్రభుత్వానికి సహకరిస్తూ కేంద్రం నుంచి వచ్చే నిధులను ఇప్పించే ప్రయ త్నం చేయాలన్నారు.ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సీఎం పోటో ఉండాలని అన్నారు.ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రైవేట్ బంగ్లానా? ప్రభుత్వ కార్యాలయం? అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కేకే మహేందర్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

**- ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ ఆఫీసులో రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాల్సిందే**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్**

**సూర్య, గంభీరావుపేట**



కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు.సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ ఆఫీసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని డిమాండ్ చేశారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రోటోకాల్ ఎక్కడ పాటించారని బిఆర్ఎస్ నాయ కులను ప్రశ్నించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కానరాని ప్రోటోకాల్ కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక ఎలా వచ్చిందని అన్నారు. సిరిసిల్ల శాసనసభ్యుడిగా గెలుపొందిన కేటీఆర్ సంవత్సరం నుండి ప్రజలకు ముఖం చాటేసి విదేశీ పర్యటనలు అంటూ, సినీ తారలను పరామర్శించడానికి హైదరాబాదుకి పరిమితమయ్యాడని ఆరోపించారు. ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సొంత నియోజకవర్గంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే జల్సాలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత 9 సంవ త్సరాల కాలంలో తెలంగాణకు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేస్తుంటే జీర్ణించుకో లేక గెలికి కయ్యం పెట్టుకుంటున్నారని కేకే మహేందర్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తే భవిష్యత్తులో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి ఏఎంసీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్ నాయకులు జంగం రాజు శంకర్ నుశ్రత్ స్వామి రాజ్ కుమార్ రాజశేఖర్ లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

**- జిల్లాలో పలుచోట్ల కావాలనే కొందరు ధర్నాలు చేస్తున్నారు**

**- సీరియల్ ప్రకారం రైతుల నుంచి సేకరిస్తున్నాము**

**- మరో రెండు రోజుల్లో కొనుగోలు పూర్తి చేస్తాం**

**- డీఆర్డీఓ శేషాద్రి**

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండలంలోని రైతుల నుంచి పారదర్శ కంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని డీఆర్డీఓ శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న సిరి సిల్ల జిల్లాలో చందుర్తి మండలంలో కొందరు వ్యక్తులు కావాలనే ధర్నా చేశారని పేర్కొన్నారు. చందుర్తి మండలంలో సరస్వతి గ్రామ సంఘం ఆధ్వర్యంలో 14-04-2025వ తేదీన ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని గుర్తు చేశారు. కేంద్రంలో ప్రతిరోజు నాలుగు కాంటాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తున్నామని వివరించారు. ఇప్పటివరకు 283 మంది రైతుల నుంచి 31,150 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. దీనిలో 29,349 క్వింటాళ్లు రైస్ మిల్లులకు తరలించా మని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రం పరిధి లో దాదాపు 20 మంది రైతుల ధాన్యం ఇంకా సేకరించాల్సి ఉందని తెలిపారు. మరో రెండు రోజుల్లో దాన్యం సేకరణ పూర్తి చేసి రైస్ మిల్లు కు తరలించి కేంద్రాన్ని మూసివేయనున్నామని అక్కడి ఐకేపీ చందుర్తి మండల బాధ్యులు పీ మమత,ఎం మంజుల,ఎం వినోద తెలిపారని వివరించారు.కానీ చందుర్తి మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు పూర్త యిన చోట మొలకెత్తిన కొంత ధాన్యం, కొందరు రైతులను తీసుకెళ్లి చందుర్తి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా చేశారని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు ఇలాగే చేశారని గుర్తు చేశారు. తాము ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. సీరియల్ ప్రకారంగానే రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్నామని తెలిపారు.

## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**- ఫిట్నెస్‌లేని బస్సులపై దుష్టి పెట్టాలి**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్**

**సూర్య, గంభీరావుపేట**



అనుమతులు లేకుండా ముందస్తు బుక్స్,అడ్మిషన్ చేస్తున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ రోజురోజుకు ప్రవేటు పాఠశాలకు ఎటు వంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లాగా పుట్టుకస్తూ,బుక్స్, అడ్మి షన్లు ముందస్తు చేస్తూ ఫీజుల మోత పెంచుతూ యజమాన్యాలు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు దృష్టి సాధించాలని ముఖ్యంగా పాఠశాలలపై ప్లే గ్రౌండ్ ఫిట్నెస్ బస్సులపై అధికారులు దృష్టి పెట్టాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## వీధి గుండాల ప్రవర్తించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



బిఆర్ఎస్ నాయకులు వీధి గుండాల్లా కాంగ్రెస్ నాయకులపై దౌర్జన్యానికి దిగారని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ ఆరోపిం చారు.మంగళవారం రోజున సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చిత్రపటం ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండాలని ఉద్దేశంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు వెళ్లారని బిఆర్ఎస్ నాయకులు కావాలనే మా నాయకులపై దౌర్జన్యానికి దిగారని అన్నారు.సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని,ఇలాంటి దాడులకు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు భయపడరని ఇకపై ఇలాంటి సంఘటనలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం నరసయ్య,వైద్య శివ ప్రసాద్,బోప్ప దేవయ్య,కత్తెర దేవదాస్,భీమరపు శ్రీనివాస్,కల్లూరి చందన, నేరెళ్ల శ్రీకాంత్,అనాల్దాస్ భాను,గడ్డం కిరణ్,ఆకునూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27 నుంచి యోగా కార్యక్రమాలు

**సూర్య బోయినపల్లి**



జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా 'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' అనే నినాదంతో హరిత యోగా, యోగా వాక్, యోగా సంగమం, యోగా ప్రభావ అనే నాలుగు కార్యక్రమాలు నిర్వ హించనున్నట్టు ఆయుష్ జిల్లా నోడల్ అధికారి, డాక్టర్ శశి ప్రభ, అదనపు నోడల్ అధికారి డా.సౌమిని (వైద్యాధికారి), అదనపు నోడల్ అధికారి డా.శ్వేత (మెడికల్ ఆఫీసర్) మరియు కన్వీనార్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ (డీపీఎం), ఎన్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27 నుంచి జూన్ 21 వరకు గ్రామ, మండల స్థాయిలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల వైద్యాధికారుల పర్యవేక్షణలో యోగా శిక్షకుల చేత ఈ కార్య క్రమాలు నిర్వ హిస్తారన్నారు. యోగా కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు అందరు పాలుపంచుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బోయినపల్లిలో మొదటి రోజు కార్యక్రమం గ్రామ పంచాయతీ, సిబ్బంది సహాయ సహకారాలతో యోగ శిక్షకులు కృష్ణహరి, అఖిల, ఆశ వర్కర్స్ గ్రామ ప్రజలు ఇన్చార్జి మెడికల్ ఆఫీసర్ షాహేన బేగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.




నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
జగిత్యాల
బుధవారం 28 మే 2025




# సీనియర్ సిటీజేన్స్ డిమాండ్లను పరిష్కరించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటీజేన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో డివిజన్,మండల,గ్రామ ప్రతినిధులకు వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 పై అవగాహన కల్పించారు.అనంతరం అసోసియేషన్ ముద్రించిన సీనియర్ సిటీజేన్స్ పిలుపు పుస్తకాలను సంఘ సభ్యులకు,వివిధ సంఘాల ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన తమ అసోసియేషన్ సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారన్నారు.సీనియర్ సిటీజేన్స్ కోసం



ప్రత్యేక సంక్షేమ శాఖ కేంద్రంలో, రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్ లో,జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ భూమి కేటాయించి,భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ,ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,అన్నీ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాలన్నారు.,రైల్వే ఛార్జీల్లో వృద్ధులకు ఆపి వేసిన రాయితీలు పునరుద్ధరించాలని, పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలని,తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టము 2007 లో ప్రతిపాదించిన సవరణ బిల్లు 2019 ని కేంద్రం పార్లమెంట్ లో పెట్టి ఆమోదింప జేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వేల్ముల ప్రకాశ్ రావు, కౌన్సెలింగ్ అధికారి పి.సి. హన్మంత్ రెడ్డి, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ, నాయిని సంజీవ రావు, రాజ్ మోహన్, టి.రాజయ్య, డివిజన్ ల, మండలాల ,గ్రామాల సీనియర్ సిటీజేన్స్,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాణి అహల్య బాయి సేవలు చిరస్మరణీయం

**- జయంతి ఉత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్**

**సూర్య పెగడపల్లి**

కులవృత్తులకు చేయూతనిచ్చి ప్రోత్సహించిన రాజమాత రాణి అహల్యాబాయి హోల్కర్ సేవలు చిరస్మరణీయమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, అహల్యాబాయి జయంతి కమిటీ కన్వీనర్ మర్రిపల్లి సత్యమ్ అన్నారు. జయంతి ఉత్సవాల పురస్కరించుకొని మండలంలోని బతికపల్లి గ్రామంలో చేనేత వస్త్రాలు తయారు చేస్తున్న కార్మికులు స్వర్గం నారాయణ, గుర్రం లక్ష్మి లను సన్మానించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ రాణి అహల్య బాయి పరిపాలించిన 28 ఏళ్ల కాలం స్వర్ణయుగం లాంటిదని, అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న కులవృత్తులను చేసుకోవడానికి ప్రోత్సాహకాలు ఇచ్చి కులవృత్తులను, చేతి వృత్తులను ప్రోత్సహించిందని అన్నారు. రెండు వందల డెబ్బై సంవత్సరాల క్రితమే రాణి అహల్యబాయి తన



ఏలుబడిలోని రాజ్యంలో మహేశ్వరం వద్ద వస్త్ర పరిశ్రమలను నెలకొల్పి చేనేత వృత్తిని ప్రోత్సహించిందని, ఆకాలంలోనే బంగారు, వెండితో జరి, పట్టు చీరలు మహేశ్వరం చీరలుగా ఎంతో ప్రాచుర్యం పొంది విదేశాలకు సైతం ఎగుమతి చేశారని అన్నారు. నిత్యం ప్రజాక్షేత్రంలో పర్యటించి రోజుకొక్క చేతివృత్తుల, కులవృత్తుల వారికి పరిష్కారం చూపేదని అన్నారు. కుల, మత, వర్ణ, లింగ భేదం లేకుండా సహపంక్తి భోజనాలు కూడా చేసేవారని అందుకే ఆమెను రాజమాత అని పిలిచేవారని అన్నారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు సాంబారి కళావతి, దురిశెట్టి మమత, బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు గంగుల కొమురెల్లి, చింతకింది అనసూయ, తోడేటి గట్టయ్య, షేర్ అంజన్న,సంకిటి రవీందర్ రెడ్డి,వరద రాము, కదారి జనార్దన్,పెంట నరేందర్, కొత్తూరి బాబు,తడగొండ అంజన్న, శ్రీనివాస్,మంద భీమయ్య,మన్నె రమేష్,కోట మల్లేష్, చింతకింది కిషోర్, కాకాల సతీష్, నేదరి సాయికృష్ణ, కన్నం పవన్ కుమార్, పాకోజి శ్రీరామ్, లెంకల లింగయ్య,ఐతరవేని అనిల్,నిఖిల్ గౌడ్, కమటం లక్ష్మణ్,పెద్ది బీరయ్య, పోరెడ్డి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వానకాలం సాగుకు సమాయత్తం

**కొడిమ్యాల సూర్య**

కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో మంగ ళవారం రైతు వేదిక లో ప్రతి మంగళ వారం



నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. వాన కాలం సాగు కు సమాయత్తం అనే అంశం పై ,ఈ వానకాలంలో ముఖ్యమైన పంటలు వరి , ప్రత్తి మరియు అపరాల పంట లైన పెసర, మినుము, కంది పంటల సాగు విషయం లో తీసుకోవా ల్సిన ముందు జాగ్రత్తల గురించి శాస్త్రవేత్తలు వివరించడం జరిగింది. పచ్చిరొట్టె జనుము,జీలుగ నే కాకుండా పెసర, మినుము వంటి విత్తనాలను కూడా వేసుకోవచ్చని తెలిపారు. వరి ఇతర పంటల సందేహాలను వెల్లల రామి రెడ్డి అను రైతు అడిగి తెలుసుకోవడం జరిగినది. ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తమకున్న సందేహాలను నేరుగా శాస్త్ర వేత్తలతో అడిగి తెలుసుకునే అవకాశం కలదు.దీనిలో జిల్లా వ్యవసాయ అధికారి V. భాస్కర్ , మండల వ్యవసాయ అధికారి P. జ్యోతి, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీలత రైతులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జయంతి వేడుకలు విజయవంతం చేయాలి

**- తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్**

**సూర్య కోరుట్ల రూరల్**

కోరుట్ల నియోజక వర్గంలోని ,కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తేదీ: 28-5-2025 బుధవారం రోజున



ఉదయం 9 గంటల 45 నిమిషాలకు టిడిపి జెండా ఎగరవేసిన అనంతరం, కేక్ కట్ చేసిన అనంతరం, స్వీట్ పంపిణీ చేసిన అనంతరం, కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో టిడిపి జెండా ఎగరవేసి అనంతరం, నిరుపేదలకు పండ్లు పంపిణీ అనంతరం, ఇబ్రహీంపట్నం మండలం వేముల కుర్తిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ సమర్పించి అనంతరం స్వీట్ పంపిణీ చేసి, మెట్పల్లి పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్లో పండ్ల పంపిణీ చేసి అనంతరం ,వెంకట్రావుపేట్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ సమర్పించి స్వీట్ పంపిణీ కార్యక్రమం కలదు. కావున నియోజకవర్గంలోని వివిధ మండలాల టిడిపి నాయకులు, తెలుగు యువత నాయకులు, టిడిపి క్రియాశీల కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, మహిళలు అందరు కలిసి ఈ ప్రోగ్రాం ని విజయవంతం చేయాలని ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు.

# డిఈవోకు సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపు జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం ఆర్యు పిపి టిజి జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిఈవో రామును ఘనంగా సన్మానించారు. తెలుగు ఉపాధ్యాయుల ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నందుకుగాను ఈ సన్మానం చేసినట్టు వారు వివరించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు పెంపొందించాలని, విద్యార్థులు మానసిక, నైతిక వికాసాన్ని పొందే విధంగా ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కటకం నరేందర్, గౌరవాధ్యక్షులు సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు నర్మూల గంగన్న, కోశాధికారి కే. సత్యం రెడ్డి, సంయుక్త కార్యదర్శి సంద రాజేందర్, తాటి గంటి సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, మడ్డి బాపు, కురుమిళ్ల మల్లేశం, సిద్ది. గంగరాజు, లలిత మనోహర్ రాజు, అనిల్ కుమార్, రహీం,ఆనంద్, సిరిమల్లె మల్లికార్జున్, మెరుగు రామచంద్రన్, ముజాకీర్ పాషా, భోగ శివప్రసాద్, చిగురు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు సీతారాం జిందాల్ ఫౌండేషన్ చేయుత

**సూర్య- కోరుట్ల రూరల్**



పట్టణంలోని లోని శ్రీ అరుణో దయ డిగ్రీ కళాశాలలో ఇంటర్, డిగ్రీలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సీతారామ్ జిందాల్ ఫౌండేషన్ వారు అర్హులైన మరియు మెరిటోరియస్ విద్యార్థులకు ఆర్థికంగా సహాయం చేయడానికి రూపొందించిన మెరిట్ కమ్ మీన్స్ ఆధారిత స్కాలర్షిప్ పథకం ద్వారా వచ్చిన చెక్కులను విద్యార్థులకు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్,ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థును అభినందించారు రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహి ంచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్ , ప్రిన్సిపల్ పోతాని నవీన్ కుమార్ అధ్యాపకులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రంగపేటలో ఉచిత పశు వైద్య శిబిరం

**సూర్య సారంగాపూర్**

ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావణ్య ఆధ్వర్యంలో ధర్మపు రి పశు వైద్య సిబ్బంది సహకారంతో మంగళ వారం సారం గాపూర్ మండలం లోని రంగపేట గ్రామంలో



ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సారంగాపూర్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ జనగాం సునీల్ మాట్లా డుతూ పశు పోషణ పశుగ్రాస పెంపకం ఉపయోగాలు ఖనిజ లవణ మిశ్రమం ఆవశ్యకత గురించి వివరించారు. అధిక పాల దిగుబడి రావడానికి అనుసరించాల్సిన యాజ మాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ఇతర ఆరోగ్య సమస్యలు కలిగిన పశువులను పరీక్షించి ఉచితంగా మందు లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 200 పశువులకు చికిత్స చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు రామదుగు రవి, ఏనుగు జోగి రెడ్డి, తాండ్ర అశోక్ రావు, గీతాంజలి విజయ్, కాసెట్టి రాజేష్, పశు వైద్య సిబ్బంది పంచాయతీ కార్యదర్శి పల్లవి మాజీ సర్పంచ్ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్ర రెడ్డి ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆశాడి హరీష్ ,మాజీ ఎంపిటిసి విమల సుధాకర్, మార్కెట్ కమిటీ ఇన్చార్జి కార్యదర్శి వెంకట్ నర్సయ్య పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

బుధవారం 28 మే 2025




# ఆధునిక భారత దేశ నిర్మాణానికి ఆర్కిటెక్ట్‌లా పనిచేసిన నెహ్రూ

### -ప్రజల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అదృష్టంగా భావిస్తున్నా -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రస్తావన లేకుండా భారతదేశ చరిత్ర పూర్తికాద ని, ఆధునిక భారత దేశ నిర్మాణానికి ఆయన ఒక ఆర్కిటెక్ట్‌లా పనిచేశారని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కొనియాడారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి తన క్యాంపు కార్యాలయంలో జరిగిన నెహ్రూ వర్ధంతి సభ కార్యక్రమం లో ఆయన పాల్గొని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నెహ్రూ దేశానికి చూపిన దిశ, శాంతి, ప్రజాస్వామ్యం, శాస్త్రీయ అభివృద్ధి నేటికీ ప్రేరణగా నిలుస్తోందని చెప్పుకొచ్చారు. నేటి యువత ఆయన ఆదర్శాలను అనుసరించి దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వాలి పిలుపు నిచ్చారు. భారత దేశ ప్రజల గుండెల్లో నెహ్రూ



చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అనంతరం పట్టణంలోని కళ్యాణ్ నగర్ లో పలు అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రజలతో కొబ్బరికాయ కొట్టించి ప్రారంభించారు. ఎన్టీఆర్ నగర్ నుండి టూఇంక్లయిన్ ఎస్.టీ.పి వరకు అమృత్-2 పథకం కింద 2 కిలోమీటర్ల పొడవైన క్లోజ్ డ్రెయిన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు వ్యయం రూ.20 కోట్ల వరకు అవుతుందనేది ఓ అంచనా. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తనను ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. రామగుండం నగర అభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించడం జరుగుతుందని, ప్రజల సమస్యలపై సత్వర స్పందన, నిర్మాణాత్మక పరిష్కారమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు రామగుండం పట్టణ ప్రగతిలో మరో మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్ర మంలో మున్సిపల్ ఈఈ రామన్, డిఈ నాయక్, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం పట్టణం లోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం అభివృద్ధికి సింథటిక్ ట్రాక్, గ్రౌండ్ ఎక్స్‌టెన్షన్ పనులపై సింగరేణి కాలరీస్ ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, ఇతర అధికారులతో కలిసి సమీక్షించారు.

## ఈ నెల 30న జూలపల్లి లో పౌర హక్కుల దినోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో ఈ నెల 30న పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ వాసంతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో షెడ్యూల్డ్ కులము లు, షెడ్యూల్డ్ తెగల జాతుల పై అంటరానితనం, దేవాలయం లోనికి ప్రవేశం, హోటల్ లో రెండు గ్లాసుల పద్ధతి, ప్రభుత్వ కుళాయిల వద్ద అస్పృశ్యత వంటివి నిర్మూలన చేయడం కోసం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమానికి గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని కోరారు.

## సులబ్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న సులబ్ కాంట్రాక్టు కార్మికులకు పి.ఎఫ్, బోనస్, వైద్యం, ఇన్సూరెన్స్ గత సంవత్సర కాలంగా పెండింగ్ ఉన్న వీ.డి.ఎ, ఎరియర్స్ తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని ఆర్జీ-3 పర్సనల్ డిజిఎం పి.సుదర్శనం కి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతిపత్రం అందజేశారు. ఇట్టి అంశాలపై జూన్-05 వ తేదీన కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్ప రాధ, విజయ, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



తమతో పాటు చిన్నప్పుడు కలిసి చదువుకున్న మిత్రుడు మరణించడంతో అతనితోపాటు చదివిన పూర్వ విద్యార్థులు మృతుని కుటుంబానికి చేయూత అందించారు. 1987- 88 విద్యాసంవత్సరానికి చెందిన బ్యాచ్ మెట్ పెద్దపల్లి పట్టణం తెనుగువాడకు చెందిన దివ్యాంగుడు లక్ష్మీరాజం ఇటీవల మృతి చెందగా చిన్ననాటి స్నేహితులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. స్నేహితులంతా కలిసి రూ. 50 వేలు విరాళాలు సేకరించి మృతుని కుమార్తె పేరు మీద ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో కజ్జపు భగవాన్, అల్లెంకి శ్రీనివాస్, సాదుల శ్రీనివాస్, మంచాల సతీష్, కేశెట్టి రవీందర్, బత్తుల వెంకటేశ్వర్లు, షఫీ, శ్రీనివాస్, రమణ, రామిల్ల బాపు, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

## మారు పేర్లు విజిలెన్స్ కేసులన్నింటినీ వెంటనే పరిష్కరించాలి

### -జీఎల్ బికెఎస్(ఐఎఫ్టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



మారు పేర్లు విజిలెన్స్ కేసులన్నిం టినీ వెంటనే పరిష్కరించాలని జీఎల్ బికెఎస్(ఐఎఫ్టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ జనరల్ మేనేజర్ కార్యాల యం ముందు ధర్నా నిర్వహించి జనరల్ మేనేజర్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు బి.అశోక్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా విజిలెన్స్ వద్ద పెండింగ్ లో ఉన్న మారు పేర్లు ఇతర విచారణ నిమిత్తం ఉన్న అన్ని కేసులను యాజమాన్యం పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని, దీంతో విసుగు చెందిన బాధితులంతా రోడ్డు ఎక్కి సింగరేణి యాజమాన్యం తమ సమస్యలను పరిష్కరించాలని కోరిన యాజమాన్యం పట్టించుకోవడం లేదని అన్నారు. సింగరేణి యాజమాన్యం యొక్క నిరంకుశ చర్యల్ని కార్మికులు కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాలని విజిలెన్స్ పెండింగ్ కేసుల్లో బాధితులు గా ఉన్న డిపెండెంట్ పిల్లలందరికీ సంఘీభావం ప్రకటించి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు బి.అశోక్, జె.సతీష్, తో పాటు సతీష్, రాజశేఖర్, శ్రావణ్, సుధాకర్, ఎం.వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారులకు పోషకాహారాలు తినిపించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



అంగన్వాడి సెంటర్ లో ప్రతి చిన్నారికి పోషకాహార విలువలు గల పదార్థాలు తినిపించాలని అంగన్వాడి టీచర్లు గుమ్మడి శారద, రబియా బేగం ,పులిపా క లక్ష్మి, అన్నారు. మంగళవారం కమా న్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ, బడిబాట, శ్రీమంతాలు, అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. పలువురు మహిళలకు శ్రీమంతం చేశారు. ఈ సందర్భంగా పలు పోషక విలువ గల బాదం, కాజు, కిస్మిస్, శనిగలు తో పాటు వివిధ పోషక విలువ గల పదార్థాల స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తప్పకుండా పాలు, ఆకు కూరలు, గుడ్లు తప్పకుండా తీసుకోవాలని కోరారు. అలాగే చిన్నారుల కు ప్రభుత్వపరంగా పోషకాహార విలువ గల పదార్థాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ములుమూరి తిరుపతి, కే.రాజమణి, గుమ్మడి స్వరూప, శీలం లక్ష్మి, కల్లేపల్లి శ్రీ మాల, కేలం లక్ష్మి, వడ్లకొండ పుష్పలత, మత్స్య శంకరమ్మ, పాల్గొన్నారు.

## 30న గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

### -ఆర్జీ-3, ఏపిఎ జిఎం కొలిపాక

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3, ఏపిఎ డివిజన్ లలో ఈ నెల 30వ తేదీన గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహి చనున్నామని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కార్పొరేట్ కార్యాలయం వారి ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలోని వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తూ నిర్దేశించిన మస్టర్ల కంటే తక్కువ అనగా 2024 సంవత్సరంలో 100 మస్టర్లు, 2025 సంవత్సరంలో ఏప్రిల్ నెల వరకు 50 మస్టర్ల కంటే తక్కువ హాజరు నమోదు చేసిన ఉద్యోగులకు సెంటినరీ కాలనీలోని సి.ఎస్.సి.ఓ.ఏ. క్లబ్ నందు ఉదయం 9.00 గంటల నుండి గైర్హాజరు కౌన్సిలింగ్ నిర్వహించబడునని తెలిపారు. కావున సదరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో ఈ కౌన్సిలింగ్ కు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. సంబంధిత గనుల సంక్షేమాధికారులు గైర్హాజరు ఉద్యోగులకు తెలియజేసి, వారి కుటుంబ సభ్యులతో సహా హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### -జిఎం కొలిపాక నాగేశ్వరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పా ట్లను చేయాలని ఆర్జీ-3 & ఏపిఎ జనరల్ మేనే జర్ కొలిపాక నాగేశ్వరరావు సూచించారు. జి.ఎం కార్యాలయము నందు మంగళవారం వివిధ గనుల, విభాగాల అధికారులతో జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు సమీక్షా సమా వేశం నిర్వహించారు. జూన్ 02న అన్ని గనులు, విభాగాల్లో ఉదయం జాతీయ పతాకాన్ని ఎగర వేయాలని, గనులను, కార్యాలయాలను మామిడి తోరణాలతో, కొబ్బరి, అరటి ఆకులతో, రంగు రంగుల కాగితాలతో అలంకరించాలని సూచిం చారు. రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ముం దు గల అమరవీరుల స్థూపానికి, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ రన్ జి.ఎం కార్యాలయం వరకు జరుగుతుందని తెలిపారు. స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పా టు చేయాలని , రుచికరమైన తెలంగాణ రుచుల ను తెలిపే తినుబండారాల స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి ని తెలిపేల సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలని సూచించా రు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ఉద్యోగులు, వారి కుటుంబాలకు సంతోషించేలా వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివా సులు, ఇంచార్జ్ ఎస్వోటు జిఎం బి.వి.సత్యనారా యణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి.పాంటింగ్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, మేనేజర్ కె.వి.రామారావు, సిహెచ్ పి డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, ఏరియా సర్వే అధికారి పి.జనార్దన్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, అధికారులు చంద్రశేఖర్, సుజీత్, ప్రవీణ్, సుధాకర్, నాగేశ్వర రావు, కళ్యాణ్ చక్రవర్తి, రాజేశ్వరి, గుర్రం శ్రీహరి, సునీల్ ప్రసాద్, రాజేశం, మురళీ, రవిచంద్ర తో పాటు వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ నామినేటెడ్ పోస్టుల్లో బీసీ జనాభా ప్రకారం పదవులు ఇవ్వాలి

**- బీసీ సాధికారిత సంఘం నేత పొలాస నరేందర్**

**సూర్య, వేములవాడ**

ప్రభుత్వం కులగణన చేపట్టినట్లుగా, బీసీ రిజర్వేషన్లను అసెంబ్లీలో ఆమోదించినట్లుగా, మంత్రి వర్గంలో, నామినేటెడ్ పోస్టుల్లో బీసీ జనాభా ప్రకారం పదవులు ఇవ్వాలని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ బీసీ జనాభా దామాషా ప్రకారం పదవులు ఇచ్చే సంపూర్ణ అధికారం ప్రభుత్వానికి ఉన్నందున,కేబినెట్లో,నామినేటెడ్ పోస్టుల్లో అమలు చేస్తారని బీసీ వర్గాలు ఆశిస్తూ , ఎదిరిచూస్తున్నాయని పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా బీసీలు నిర్విరామంగా బీసీల హక్కుల సాధనకై సంఘటితంగా చేస్తున్న పోరాటాల ఫలితంగా, బీసీల్లో అవగాహన, ఐక్యత,చైతన్యం పెరగడంతో పాటుగా బీసీ వర్గాల నుంచి వచ్చిన ఒత్తిడులకు స్పందించి,ప్రభుత్వం తన హామీల్లో ప్రధాన బాగమైన సామాజిక కులగననను,రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అధికారికంగా కులగణన సర్వేను చేపట్టి బీసీ జనాభా 46.3 శాతమని, ముస్లిం బీసీలు 10.3 శాతమని,మొత్తం బీసీ శాతం 56.6 శాతమని అదికారికంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, కులగణన సర్వేలో తేలిన బీసీ జనాభా దామాషా ప్రకారం త్వరలో విస్తరించనున్న మంత్రివర్గంలో,ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల్లో పదవులను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.స్థానిక సంస్థలలో, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వంకు లేకపోవడంతో, రాష్ట్ర ప్రభుత్వం ఉభయ సభల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, గవర్నర్ గారి ఆమోదంతో, పార్లమెంటులో బీసీ బిల్లుల ఆమోదం కొరకు కేంద్రానికి పంపిన విషయం విధితమే అని నరేందర్ అన్నారు. కానీ మంత్రివర్గ విస్తరణలో ,ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల్లో బీసీ జనాభా దామాషా ప్రకారం 56.6 శాతం బీసీలకు పదవులు కల్పించే సంపూర్ణ అధికారం రాష్ట్ర



ప్రభుత్వంకు ఉన్నందున ,కేబినెట్లో , ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో బీసీ జనాభా దామాషా ప్రకారం పదవులు కల్పించాలని ,సామాజిక న్యాయాన్ని పాటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు . బీసీ జనాభా దామాషా ప్రకారం పదవుల కేటాయింపు అమలు చేయడంలో ప్రభుత్వం వెనుకాడుతుండడం వలన బీసీ వర్గాలు నిరాశ,నిస్పృహకు లోనౌతున్నారని పొలాస నరేందర్ తన ఆవేదనను వ్యక్తపరిచారు. ఏది ఏమైనప్పటికి బీసీ జనాభా దామాషా ప్రకారం మంత్రివర్గ విస్తరణలో,ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో బీసీలకు పదవులు కల్పించాలని బీసీ వర్గాలు ముక్త కంఠంతో ప్రభుత్వాన్ని కోరుచుండేనని నరేందర్ అన్నారు.

## అహల్య బాయ్ హెూల్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**- సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రాణి అహల్యాబాయ్ హెూల్కర్ జీవితాన్ని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ అన్నారు. సామాజిక సమరసత వేదిక జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహారాణి అహల్యాబాయ్ హెూల్కర్ త్రిశతాబ్ది ఉత్సవ ముగింపు కార్యక్రమము స్థానిక గీత విద్యాలయం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం,చిత్రలేఖనం అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానము చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబంలో జన్మించి రాజ్యానికి మహారాణిగా ఉంటూ పాలనాపరంగా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. మహిళా సాధికారత కోసం కృషిచేసిన మహనీయురాలు హెూల్కర్ అని కొనియాడారు. విదేశీ దండయాత్రలో దేశంలో దెబ్బతిన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కాశి, మధుర, సోమనాథ్, అయోధ్య తదితర దేవాలయాలను పునరుద్ధరించడమే కాకుండా అక్కడ భక్తుల కోసం అన్న సత్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. రాణి అహల్యబాయ్ హెూల్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అంకం లక్ష్మణ్, డా.అరుణ సామాజిక సమరసత వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు కనికరం లచ్చన్న, కార్యదర్శి సోమిరెడ్డి భూమిరెడ్డి, ఉపాధ్యక్షులు సింహరాజు సూర్యనారాయణ, ఆకుతోట వెంకటరమణారెడ్డి, ఇల్లెందుల పురుషోత్తం, భోంధూకురి శ్రీనివాస్, భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు,అశోక్ రావు, లక్ష్మణరావు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ కు అవోప అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ ఆర్థిక చేయూత

**సూర్య కోరుట్ల రూరల్**




ప్రమాద వశాత్తు కోరుట్ల అర్బన్ కాలనీ వాసుడైన పల్లెర్ల శ్రీనివాస్ గారికి యాకిన్పూర్ శివారులో లారీ ఢీకొని 4-5 చోట్ల విరిగి ఆస్పత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంట్లో మంచానికి పరిమితమైన తనకు, కోలుకోవడానికి ఆర్థిక సహాయం అందించాలని తల్లిదండ్రుల వేడుకోగా తను నిర్వహిస్తున్న వాసవి సేవా దళ్ జగిత్యాల మూడు గ్రూపు ల ద్వారా దాతలు రూ!! 47,044=00 లను సహాయం అందించగా వాటిని కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీయుత సురేష్ బాబు చేతులమీదుగా బాధితుని తల్లిదండ్రులైన పల్లెర్ల వెంకన్న దంపతులకు ఈ రోజు అందజేయడం జరిగింది. నిరుపేదలకు తోచిన రీతిలో సహాయం అందించాలని వారి కుటుంబాలను అందుకోవాలని, స్పెషల్ బ్రాంచ్, జగిత్యాల లో ASI గా పనిచేస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.

## విజయవంతంగా ముగిసిన రాజీవ్ యువ వికాస్ ఇంటర్వ్యూలు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన రాజీవ్ యువ వికాస్ పథకం బిసి లబ్ధిదారుల ఇంటర్వ్యూలు విజయవంతంగా ముగిసినట్లు ఎంపిడిఓ చిరంజీవి తెలిపారు. రాయికల్ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి రాజీవ్ యువ వికాస్ పథకం కు దాదాపు 2500 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా, వారందరికీ వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ ల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహిం చినట్లు ఎంపిడిఓ చిరంజీవి తెలిపారు.ఇంకా ఎవరైనా ఇంట ర్వ్యూలకు హాజరు కాని వారు ఈ నెల 28న అనగా బుధవారం ఉదయం 10.30 నుండి సాయత్రం 5గంటల వరకు చివరి అవకాశం ఇవ్వడం జరగుతు ందని, హాజరు కానీ లబ్ధిదారులు ఇట్టి అవకాశమును సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. కాగా ఇట్టి కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి,సి.ఈ.ఓ గౌతమ్ రెడ్డి హాజరై, ఇంటర్వ్యూలను పర్యవేక్షించారు. లబ్ధిదారుల నుండి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వం ద్వారా ఉత్తర్వులు రాగానే లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ఇట్టి రుణాల మంజూరు కోసం దళారులను నమ్మొద్దని,అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు,గ్రామ కార్యదర్శులు,కారొబార్లు,వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కరోనా పేరిట ప్రజలను భయాందోళనకు గురి చెయొద్దు

**- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**

**సూర్య కోరుట్ల రూరల్**



ప్రపంచ వ్యాప్తంగా కరోనా పేరిట జరిగిన విద్వాంసం మర్వక ముందే మళ్లీ మనల్ని భయాం దోళనకు గురిచేసే గందరగోళం పునరావృతం అవుతుందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు. సోమవారం కోరుట్లలోని తన కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ కేవలం భయాందోళన వల్లే చాలా మంది గతంలో మృతి చెందారని ఇకపై అలాంటి సమస్యలు రాకూడదని దానికి దేశ పౌరులుగా మనందరి బాధ్యతగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న పుకార్లు నిజమైన వాటిని పదేపదే పెట్టడం వల్ల తీవ్ర ప్రాణనష్టం జరుగుతుందని అది గతంలో మనందరం సవి చూశామని గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులు, వైద్యులు వారి సిబ్బంది, పోలీసులు, రెవెన్యూశాఖ మరియు పాత్రికేయులు ప్రజలను అప్రమత్తం చేయడంలో వారిని రక్షించడంలో కీలక పాత్ర పోషించారని భవిష్యత్తులో కూడా వారి సేవలు వుంటాయని అలాంటి అప్పుడు సోషల్ మీడియాలలో వ్యాపార దృక్పథంతో ప్రజలను భయాందోళనకు గురిచేసి లబ్ది పొందాలని చూడడం కొందరు మానుకోవాలని పేట భాస్కర్ సూచించారు.

## ఈ నెల 31న హలో మాదిగ చలో వరంగల్

**- మంద కృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు భారీగా తరలిరావాలి**

**సూర్య. ఇల్లంతకుంట.**



ఈ నెల 31 న హలో మాదిగ చలో వరంగల్ కార్యక్రమానికి మండల మాదిగలు భారీగా తరలి రావాలని ఎమ్మార్పి ఏస్ మండల అధ్యక్షులు మంద రాజు మంగళవారం ప్రకటన లో కోరారు. ఎమ్మార్ పి ఏస్ వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఢిల్లీలో పద్మశ్రీ అవార్డు రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోని వస్తున్న నేపథ్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ లో ఘన స్వాగతం పలికేందుకు మాదిగ, ఉపకులాలు,అనుబంధ సంఘాల నాయకులు కలిసి భారీగా వరంగల్ కు తరలిరావాలని కోరుతూ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షులు తడకపెల్లి భూమయ్య,మండల సీనియర్ నాయకులు పసుల వెంకటి,కాసుపాక శంకర్, ప్రధాన కార్యదర్శి సావనపల్లి శంకర్,ఉపాధ్యక్షులు పట్నం మహేందర్, కాసుపాక సురేష్ , బెజ్జంకి తిరుపతి,బూత్కూరి ఆంజనేయులు,బొడ్డు వెంకటేశం, మంద రవి, తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో రక్తదానం

**సూర్య పెగడపల్లి**



ఆంధ్ర ప్రదేశ్ లోని కడప జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ25 మహానాడు కార్యక్రమంలో మంగళ వారం తెలంగాణ తెలుగుదేశం నాయకులు పెద్దపల్లి పార్లమెంటు పరిశీలకులు అక్కపాక తిరుపతి, రాష్ట్ర నాయకులు డా.బత్తుల ప్రదీప్ పాల్గొన్నట్లు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు సామాజిక సేవ సంస్థ ద్వారా నిర్వహించిన రక్తదాన శిబిరంలో సామాజిక సేవకులు, శాశ్వత రక్తదాత డా.బత్తుల ప్రదీప్ 38 సారిరక్తదానం చేయగా, రక్తదాన శిబిర నిర్వాహకులు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## శ్రీ సాయి రామ దేవాలయ హుండీ లెక్కింపు

**సూర్య -కోరుట్ల**



పట్టణంలోని సాయి రామా నది తీరంలో గలశ్రీ సాయి రామ దేవాలయంలో మంగళ వారం దేవాలయ హుండీలను విప్పి లెక్కించగా రూ2, 02,062/- వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కే .కాంతరెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ పరిశీల కులు ఎం రాజమౌళి, ధర్మకర్తలు, అర్చకులు ,సిబ్బంది, సేవా సమితి భక్తురాల్లుపాల్గొన్నారు.

## బీర్పూర్ తహసీల్దార్ గా సుజాత

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల తహసిల్దార్ గా గడప సుజాత మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన ముంతాజ్ బుద్దీన్ బదిలీ కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి బదిలీపై వచ్చిన సుజాత తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించగా కార్యాలయ సిబ్బంది నూతన తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు

## ముగిసిన యువ వికాసం ఇంటర్వ్యూలు

**సూర్య పెగడపల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కోసం రాజీవ యువ వికాసం ద్వారా స్వయం ఉపాధి యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక చివరి రోజైన మంగళవారం ఇంటర్వ్యూలు ముగిసినట్లు ఎంపీడీవో ఏ శ్రీనివాసరెడ్డి తెలిపారు. అన్ని కార్పొరేషన్లకు సంబంధించిన 561 యూనిట్లు గాను, 2103 దరఖాస్తుదారుల సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి, ఇంటర్వ్యూ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకే పారదర్శకంగా అర్హులైన వారిని ఎంపిక చేస్తామని, దరఖాస్తుదారులు దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం సమత, ఆయా బ్యాంకుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

### పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను

# సమర్థవంతంగా అమలు చేయాలి

### - కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్

### - తిమ్మాపూర్‌లో నేర సమీక్ష నిర్వహించిన సీపీ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మంగళవారం నాడు తిమ్మాపూర్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ స్థాయి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని సీపీ ఆదేశించారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తమ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను తరచుగా సందర్శిస్తూ, ఎస్సైల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి నెలా పోలీస్ స్టేషన్ వారీగా సర్కిల్ స్థాయిలో నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు.ఆకస్మిక శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కోవడానికి లాఠీ, హెల్మెట్ వంటి రైట్ గేర్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎస్‌హెచ్‌ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై స్థాయి అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. రికార్డుల నిర్వహణ, కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేసి, వేలం వేయడానికి పై అధికారులకు తెలపాలని సూచించారు.రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్, తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్‌ల ఏర్పాటు, సమన్ల అమలు వంటి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కి ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌లను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించాలని, సెక్టార్లను సబ్-సెక్టార్‌లుగా విభజించి కానిస్టేబుల్‌లను కేటాయించడం ద్వారా క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని సీపీ పేర్కొన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారాన్ని సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. గంజాయి, అక్రమ ఇసుక, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలపై దృష్టి సారించి తగిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. పెండింగ్ వారెంట్లను అమలు చేయాలన్నారు. తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను "బ్లాక్ హెూల్స్" గా గుర్తించి, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో రూరల్ ఏసిపి ఏఎస్పీ శుభం ప్రకాష్, తిమ్మాపూర్ ఇన్‌స్పెక్టర్ జి సదన్ కుమార్, ఎస్సైలు వివేక్ (ఎల్.ఎం.డి.), శ్రీనివాస్ (చిగురుమామిడి), నరేష్ (గన్నేరువరం) ప్రొబేషనరీ ఎస్సైలు అరుణ్, క్రాంతి, జగదీశ్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ కార్యాలయంలో మోదీ ఫొటో ఉంటుందా?

### - బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు

**సూర్య - మానకొండూర్**



సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడికి దిగిన కాంగ్రెస్ నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు డిమాండ్ చేశారు. ఏక పక్షంగా వ్యవహరిస్తూ బీఆర్ఎస్ నేతలపై పోలీసులు దాడి చేయడం దారుణమన్నారు. రాహుల్ గాంధీ కార్యాలయంలో ప్రధాని మోదీ చిత్రపటం ఉంటుందా అని కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. మానకొండూరులోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ సుడా చైర్మన్ జి.వి రామకృష్ణారావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిన్న కేటీఆర్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా కండిస్తున్నారు.రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని ఎక్కడైనా జీవో ఉందా అని ప్రశ్నించారు.బీజేపీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం ఫోటో ఉన్నదా అన్నారు. రేవంత్ రెడ్డి చిటర్, 420 అని అతని ఫోటో పెట్టుకోమంటర అని మండిపడ్డారు.వడ్లు కొనే దిక్కు లేదు కానీ మ ఆఫీసు మీద దాడి చేస్తారా,చంద్రబాబు నాయుడు తో చేతులు కలిపి ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో అందల పోటీ పెట్టి ఆ మహిళను వేదించి తెలంగాణ ఇజ్జత్ తీసిన చరిత్ర మీదన్నారు. నిన్న సిరిసిల్లలో జరిగిన దాడిపై బేషరతుగా క్షేమపన చెప్పాలని,రానున్న రోజుల్లో మరో సారి ఇలాంటి ఘటనలు జరిగితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. కేటీఆర్ క్యాంపు కార్యాలయం పై దాడి చేసిన కాంగ్రెస్ నాయకుల మీద కేసులు బుక్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, రామంచ గోపాల్ రెడ్డి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, శాతరాజు యాదగిరి, సాయవేణి రాజు యాదవ్, గుర్రం కిరణ్ గౌడ్, నెల్లి శంకర్,పిండి సందీప్,బోడ శేఖర్,రఘు, కొండూరి శంకర్, రమేష్ తదితరులు ఉన్నారు.

## భూకబ్జాలపై అధికారుల విచారణ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని గంగొని కుంటకు చెందిన భూమి కబ్జాకు గురైందన్న పలువురు చేసిన ఫిర్యాదుల మేరకు మంగళవారం హుజురాబాద్‌లో నీటిపారుదల శాఖ అధికారులు విచారణ జరిపారు. గత 15 సంవత్సరాలుగా హుజురాబాద్ సర్వే నెంబర్ 2477లో గంగొని కుంట శిఖం భూమి 12 ఎకరాల 16 గుంటలు ఉండాలి. ఈ భూమిని కొంత మంది వ్యక్తులు అక్రమంగా స్వాధీనం చేసుకుని నిర్మాణాలు చేపడుతున్నారు. కొంత మంది వ్యక్తులు ఏకంగా అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకుని పక్కా నిర్మాణాలకు కూడా చేపట్టారు. ఈ విషయంపై పలువురు స్థానిక అధికారులకు గతంలో ఫిర్యాదు చేసిన ఆక్రమణలు మాత్రం ఆగలేదు. కాగా ఇటీవల ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు కొలిపాక సమ్మయ్య కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ మంగళవారం ఇరిగేషన్ శాఖకు సంబంధించిన ఏఈ వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులను సర్వే కోసం పంపించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ ఏఈలు సునీత, ప్రీతిలు గంగొని కుంట ప్రాంతంలో ప్రత్యక్షంగా పరిశీలించారు. కుంట సామర్థ్యం ఎంత బఫర్ జోన్, ఏది ఎఫ్టిఎల్ ఎంత అనే విషయాలను కూలంకషంగా పరిశీలించి రెవెన్యూ అధికారుల సహాయం తీసుకుంటామని తెలిపారు. ప్రాథమికంగా సర్వే చేసి ఉన్నతాధికారులకు సర్వే వివరాలను అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలిపాక సమ్మయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ సందీప్, లష్కర్లు భాస్కర్, మొగిలి, రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొలిపాక సమ్మయ్య మాట్లాడుతూ... హుజురాబాద్ పట్టణంలోని గంగొని కుంట, చిలుక వాగు, గుండ్ల చెరువు, మోడల్ చెరువు మొదలైన నీటి వనరుల సంబంధిత స్థలాల కబ్జాను వివిధ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే చేసి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వ్యక్తులపై చట్టరీత్యా కఠినమైన చర్యలు కేసులు పెట్టాలని ఆయన కోరారు.

## బోర్ వెల్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్

### - కృతజ్ఞతలు తెలిపిన దేవాలయ కమిటీ బాధ్యులు, కాలనీ ప్రజలు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయము, స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బోర్ వెల్ వేయించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు, శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం నరసయ్య, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసి గుడి, స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం దేవాలయ, కాలనీ చౌరస్తాలో బోర్ వేయించాలని వినతిపత్రం సమర్పించారు. ఆ సమయంలో తప్పకుండా బోరు వేయిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బోర్ వెల్ వేసినందుకు దేవాలయ, కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్రలు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్‌కు దేవాలయ కమిటీ, కాలనీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.

## చేప పిల్లల పంపిణీపై సిఎంకు లేఖ

**సూర్య, వీణవంక**



చేప పిల్లల పంపిణీలు జరుగుతున్న అవినీతిపై సొసైటీ సభ్యులతో సమావేశం జరిపి దీనికి సంబంధించి సొసైటీ సభ్యుల నిర్ణయం మేరకు ముఖ్యమంత్రికి జిల్లా ఫిషర్ మెన్ కాంగ్రెస్ చైర్మన్ లేఖ రాయడం జరిగింది. గవర్నమెంట్ ఫిష్ సీడ్ ఫామ్స్ బాగు చేసి వాటి నుండి చేప పిల్లల ఉత్పత్తి చేసి నాణ్యమైన చేప పిల్లలను సరఫరా చేస్తూ సొసైటీలకు రైతుబంధులా మత్స్య బంధు ఇవ్వాలని సొసైటీల నిర్ణయం మేరకు ఫిషర్ మెన్ కాంగ్రెస్ కమిటి వీణవంక మండల్ చైర్మన్ ఎలవేని సదయ్య మత్స్యకారుల పక్షాన ముఖ్యమంత్రికి లేఖ రాయడం జరిగింది.


## ఎన్టీఆర్‌కు భారత రత్న అవార్డు ఇవ్వాలి

**సూర్య, హుజురాబాద్**

తెలుగువారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన స్వర్గీయ ఎన్టీ రామారావుకు భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వాలని రైతు, ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పొలాడి రామారావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీ రామారావు పేద ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు, పథకాలు ప్రవేశపెట్టి గొప్పవాడయ్యాడని అన్నారు. బీసీల ఎదుగుదల కోసం బడుగు, బలహీన వర్గాల ప్రయోజనం కోసం ఎన్టీఆర్ ఎల్లప్పుడూ కృషి చేశాడని అన్నారు. సినీ రంగంలో ఆయన రారాజుగా ఉన్నాడని అన్నారు. బుధవారం ఆయన జయంతి సందర్భంగా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు భారతరత్న ఎన్టీఆర్‌కు ఇవ్వాలని మరోసారి కేంద్రాన్ని కోరాలని అన్నారు.

## మరణించిన స్నేహితురాలి కుటుంబాన్ని ఆదుకున్న సహచర మిత్రులు

**సూర్య, గంగాధర**



గర్షకుర్తి గ్రామానికి చెందిన అలిశెట్టి అనురాధ ఆక్సిడెంట్‌లో అకాల మరణం చెందగా తన కుమారులకు అనురాద ఎస్ఎస్సి బ్యాచ్ (2001-02) తోటి స్నేహితులు మృతురాలి కుటుంబానికి అండగా నిలిచి ఆదుకున్నారు. మిత్రులు కలిసి 80 వేయిల రూపాయలు చెరొక నలభై వేయిల చొప్పున ఫిక్సుడ్ డిపాజిట్ చేసి ఆదుకున్నారు. తోటి స్నేహితురాలు మరణించిన కుటుంబాన్ని ఆదుకోవడం గ్రామప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.

## రోడ్లపైకి వస్తున్న మురుగునీరు

**సూర్య కొత్తపల్లి**

రేకూర్తిలోని నేత కాని వాడలో ఇళ్లలోని మోరీల చెత్తా చెదారం రోడ్లపైకి వస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు దుర్గం మారుతి ఒక ప్రకటనలో తెలిపారు. తక్షణమే ప్రజలకు అసౌకర్యంగా ఉన్న సమస్యను తక్షణమే మున్సిపల్ అధికారులు పరిష్కరించాలని కోరారు.

# రైతులు లాభసాటి పంటలు పండించాలి

## - ఆయిల్ పామ్ పంటలను ప్రత్యామ్నాయంగా వేయాలి - కలెక్టర్ బి సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రైతులు పండించే వరి నిల్వలు అవసరానికి మించి ఉన్నాయని, కూలీల కొరత అధికంగా ఉందని, వరికి వచ్చే చీడపీడల సమస్య ఎక్కవగా ఉండడం వల్ల లాభసాటి పంటలు పండించాలని, ఆయిల్ పామ్ పంట నే దానికి ప్రత్యామ్నాయమని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని నిజామాబాద్ రోడ్డు వైపు గల జి ఆర్ ఫంక్షన్ హాలులో ఉద్యాన శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ లో అరటి, బొప్పాయి, వక్క, కోకో వంటి అంతర పంటలు వేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చని, ఈ సంవత్సరంలో 3750 ఎకరాలలో ఆయిల్ పామ్ నాటుటకు



లక్ష్యం ఉందని తెలిపారు. డిహెచ్ఎస్వో శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ./- లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200 సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని వివరించారు. కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న కొంతమంది ఆదర్శ రైతులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్యామ్ ప్రసాద్,లోహియా సిఈవో సిద్ధాంత్ లోహియా, మార్కెటింగ్ మేనేజర్ ప్రదీప్ పట్నాయక్, జగిత్యాల ఏడిఏ తిరుపతి నాయక్, ఉద్యాన అధికారులు,,లోహియా జిల్లా మేనేజర్ విజయ్ భరత్, క్షేత్ర సిబ్బంది, డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు



# మంథనిలో భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయం

**సూర్య మంథని**

మంథని మున్సిపల్ పరిధిలోని భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయ మయ్యాయి. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని రోడ్లు జలమయమై చెరువులను తలపించాయి. మున్సిపల్ పరిధిలోని పద్మశాలి వీధి, ఆర్టీసీ బస్టాండ్, పూలే విగ్రహం నుంచి ఆర్ డి ఓ ఆఫీస్ కి వెళ్లే దారి, బస్టాండ్ పక్కన ఉన్న సాయిబాబా దేవాలయం ముందు రోడ్లపై మోకాళ్ళ లోతు నీరు చేరుకోగా పాదచారులు, వాహనదారులు, ప్రజలు కొంతసేపు ఇబ్బంది పడ్డారు. మున్సిపల్ పరిధిలో కొత్తగా నిర్మించిన డ్రైనేజ్ కల్వర్టులు పైకి ఉండి నాళాలు కిందికి ఉండడంతో అలాగే నాళలలో పేరుకు పోయిన చెత్త చెదారం వాన నీటికి అడ్డుపడడంతో నీరు రోడ్లపైకి చేరుకొని రోడ్లన్నీ జలమయమై చెరువులను తలపించాయి.

# సిరిసిల్లలో భారీ వర్షం- జలమయమైన రహదార్లు







**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. సిరిసిల్ల పట్టణ పరిధిలో కురిసిన వర్షంతో ప్రధాన రహదారులన్నీ వాగులను తలపించాయి. మంగళవారం మధ్యాహ్నం నాలుగు గంటల ప్రాంతంలో ప్రారంభమైన వర్షం ఏకధాటిగా గంట పాటు కురవడంతో పట్టణంలోని పాత బస్టాండ్, పెద్ద బజార్,నేతన్న చౌక్, సంజీవయ్య నగర్ కూడలి, వెంకంపేట, అశోక్ నగర్,అంబికా నగర్ లతోపాటు శాంతినగర్, శ్రీనగర్ కాలనీలలో పెద్ద ఎత్తున వరద నీరు చేరుకొంది. వర్ష ప్రభావంతో జనజీవనం అస్తవ్యస్తమైంది.పెద్ద బజార్ ప్రాంతంలోని కొన్ని దుకాణాల్లోకి వరద నీరు చేరుకుంది.ప్రధాన రహదారులన్నీ వరద నీటితో నిండి ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సిరిసిల్ల పట్టణంలో మంగళవారం 52 మిల్లీమీటర్ల వర్షం కురరవగా జిల్లాలో అత్యధికంగా వేములవాడ మండలం నాంపల్లిలో 102 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. మరోవైపు బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారీ వర్షం కురువచ్చని వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**సూర్య- కోరుట్ల**




ఇంటర్ డిగ్రీలలో ఉత్తమ ఫలితాలు సాధించి రానున్న రోజులలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియట్ డిగ్రీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు సీతారాం జిందాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెరిటో రియస్ విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడానికి రూపొందించిన మెరిట్ కం మీన్స్ ఆధారిత స్కాలర్షిప్ పథకం ద్వారా చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థును అభినందించారు .రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్ , ప్రిన్సిపల్ పోతాని నవీన్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

## - సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శిస్తూ.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన జిల్లాలోని వెలగటూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్, ఫైవ్ ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ూ% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని



విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ




సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ఎస్పి వెంట డిఎస్పి రఘు చంధర్ ,ఎస్.ఐ లు ఉమా సాగర్ ,సతీష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకమైనది

## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 26 నుండి సుమారు 50 పనిదినాల పాటు 269 మంది లైసెన్స్ డ్ సర్వేయర్లకు శిక్షణను ఇస్తున్నామని అన్నారు. ఈ శిక్షణను సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సంద ర్భాలలో ప్రభుత్వ అవసరాల సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహిం చాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే ,ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయంలో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లు



కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు క్రమం తప్పకుండా హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో రైతులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందిన వారికి సర్వే పనులు లభిస్తాయని తెలిపారు. గత రికార్డులను పరిశీలిస్తూ క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి సర్వే విధానాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శిక్షణ పొందుతున్న సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

### పేదలకు అపన్న హస్తం అందించడమే

# ప్రభుత్వ లక్ష్యం...

**– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**– ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ అగ్రహారం శ్రీ కన్వెన్షన్‌లో 371 మంది లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది ఆది శ్రీని వాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై యారు. ప్రభుత్వ విప్ మాట్లా డుతూ సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో పెట్టి తీరాల్సిందే నని స్పష్టం చేశారు. అది కేటీఆర్ సొంత ఆఫీసు కాదని, ఆయన అందులో శాశ్వతంగా ఉండరని పేర్కొన్నారు. సిరిసిల్ల ఎమ్మెల్యే ఎవరు ఉంటే వారికి అధికారికంగా కేటాయించే క్యాంప్ ఆఫీస్ అన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రభు త్వం క్యాంప్ ఆఫీస్‌లు నిర్మాణం చేసిందన్నారు. అది ప్రభుత్వ ఆఫీస్ అని, ప్రతి ప్రభుత్వ కార్యాల యంలో కచ్చితంగా సీఎం ఫోటో పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి ఫోటో పెట్టడానికి కేటీఆర్‌కు ఎందుకంత నామోషీ అని వ్యాఖ్యానిం చారు. కేటీఆర్ అహంకారం తగ్గించుకోకపోతే ఈ సారి సిరిసిల్ల క్యాంపు కార్యాల యాన్ని కూడా ప్రజలు ఖాళీ చేయిస్తారన్నారు. మా ముఖ్య మంత్రి ఫోటో ఉండాలని కాంగ్రెస్ కార్యకర్తలు అడగడంలో తప్పు లేదని, మా కార్యకర్తలు ప్రశ్నిస్తే సహించలేక బీఆర్ఎస్ నాయకులే దౌర్జన్యానికి దిగారన్నారు. మేమే ఇంకా అధికా రంలో ఉన్నామని బీఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారని, ఇలాంటి వైఖరి వల్లనే పార్లమెంటు ఎన్నికల్లో జీరోగా మారారని, ఇక ముందు అడ్రస్ కూడా ఉండదని హెచ్చరించారు.




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో జిల్లా కలెక్టర్, నా ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందని గత ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి కోసమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారని గుర్తుచేశారు. ఎన్నికల ముందు మీకు ఇచ్చిన మాట ప్రకారం నేడు ఇందిరమ్మ ఇళ్లు మంజూ రు చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ నియోజక వర్గంలోని పేద వారికి స్వంత ఇంటి కల సాకారం చేయడానికి 3500 ఇల్లు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. ముంపు గ్రామాల ప్రజలకు 240 కోట్లతో 4696 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిం దని,ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీ లను నెరవేరుస్తామని, ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- లబ్ధిదారుడి ఇంటికెళ్లి సిఎంఆర్ చెక్కు అందజేత - స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి జువ్వాడి నర్సింగరావు**

**సూర్య, మల్లాపూర్**

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని కుస్తాపూర్, రత్నాపూర్ గ్రామాల్లో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులు 23 లక్షల విలువ గల అభివృద్ధి పనులకు జువ్వాడి నర్సింగరావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి మంగళవారం భూమిపూజ చేసారు. అనంతరం మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయం వద్ద జడ్పీ నిధులతో వేయించిన త్రాగునీటి మోటర్ ని ప్రారంభించారు. మండలంలోని ఆయా గ్రామాల 40మంది సిఎంఆర్ లబ్ధిదా రులకు రూ.14,74,000 గల చెక్కులు పంపిణీ చేసారు. మండల కేంద్రానికి చెందిన లబ్ధిదా రుడు రాజం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఇంటికి వెళ్ళి పరామర్శించి సిఎంఆర్ చెక్ అందజేశారు. తనకు అన్ని విధాల అండగా వుంటానని భరోసా ఇచ్చారు. అనంత రం కార్యకర్తలతో మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించే బాధ్యత పార్టీ శ్రేణులు తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి గెలుపే ధ్యేయంగా సత్తా చాటాలని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు అంతడుపుల నర్సయ్య, నల్ల బాపురెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, వరద సురేష్, సరికెల మహిపాల్, పుంర్ర శ్రీనివాస్ రెడ్డి, మరిపెల్లి మల్లయ్య, నూతిపెల్లి రాజం, సిరిపురం రవీందర్, గాజుల రాజరెడ్డి, నిఘా రవి, చింత కుంట సంజీవ్, బండారి రమేష్, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి అనార్థాలపై యువతకు అవగాహన

**సూర్య, బీర్పూర్**

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు యువతలో గంజాయి నిర్మూ లన అవగాహనలో భాగంగా బీర్పూర్ మండలం తుంగూరులోని ప్రైవేట్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్లో శిక్షణ తీసుకుంటున్న యువకులకు గంజాయి అనార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా బీర్పూర్ ట్రైనీ ఎస్సై రాజు మాట్లాడుతూ గంజాయి ఇతర డ్రగ్స్ త్రాగడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, దాని ద్వారా బంగారు భవిష్యత్తు నాశనం అవు తుందని యువకులకు తెలియజేశారు. సెలవుల లో దొరికిన సమయాన్ని కంప్యూటర్ శిక్షణ కోసం వినియోగిస్తున్నందుకు వారిని అభినం దించారు. మంచి అలవాట్లతో మంచి భవిష్యత్తు ఉంటుం దని వారికి తెలియజేశారు.యువతపై వారి తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవిస్తారని వారికి తెలియజేసి ఎవరు కూడా వారి తల్లి దండ్రుల ఆశలను వమ్ము చేయకుండా మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని చెడు అలవాట్లకు గురికాకుండా ఉండాలని తెలియ జేశారు. ఎవరైనా గంజాయికి అల వాటు పడిన, గంజాయి అమ్మిన, కొన్న, పోలీస్ వారికి తెలియజేయాలని చెప్పారు. బీర్పూర్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656828కి తెలియపర చాలని చెప్పారు. యువత ముఖ్యం గా ధూమపానం మద్యం గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని ఘంటా పథంగా చెప్పారు. గంజాయి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువతకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది.



## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య, ఎండపల్లి**



విజిబుల్ పోలీసిం గ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీసులకు సూచిం చారు. మంగళవా రం వెల్గటూర్ పోలీ స్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, రికార్డ్ మెయింటెనెన్స్, రైటర్ రూమ్‌లను, స్టేషన్ మొత్తాన్ని కలియదిరిగి పరిశీ లించి పలు సూచనలు చేశారు. ఎస్పీ వెంట డిఎస్పీ రఘు చందర్, ఎస్ఐలు ఉమా సాగర్, సతీష్‌లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఈ శ్రమ్‌లో పేరు నమోదు చేసుకోవాలి

**- కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ సురేంద్ర కుమార్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో ఫుడ్ డెలివరీ, హోమ్ సర్వీసెస్, కొరియర్ సర్వీసెస్, ఏసీ టెక్నిషియన్స్, గ్రాఫిక్ డిజైనర్స్, వీడియో ఎడిటర్స్, ఉబర్, ఓలా, రాపిడో, స్విగ్గీ, జోమాటో, జెప్టో, అర్బన్ కంపెనీ మొదలగు ఆన్లైన్ ప్లాట్ ఫారం లో విధులు చేసేవారు తప్పనిసరిగా ఈ-శ్రమ్ పోర్టల్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కార్మిక శాఖ అసిస్టెంట్ కమీషనర్ సురేంద్ర కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ పేరు నమోదు చేసుకున్న కార్మికులు ప్రభుత్వం అమలు చేసే సాంఘిక సంక్షేమ పథకాలు వీరికి వర్తిస్తాయని తెలిపారు. దీనికి గాను తమ మొబైల్ నంబరు, ఆధార్ కార్డు, పాన్ కార్డు ద్వారా సొంతంగా గానీ, సి.ఎస్.సి సెంటర్లలో గానీ తమ పేరు నమోదు చేసుకొని యూనిక్ గుర్తింపు కార్డు పొందగలరని తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శికి సన్మానం

**సూర్య, ఎండపల్లి**



బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా నూత నంగా నియామకమైన ఎలుక భగవాన్ యాదవ్ ను మంగళవారం వివిధ బిసి కుల సంఘాల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా సీనియర్ నాయకుడు, గౌడ సంఘం నాయ కుడు తిరుమల ప్రమోద్ గౌడ్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎండపల్లి మండల శాఖ అధ్యక్షుడు మందపల్లి శ్రీనివాస్ నాయి, గౌడ సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు వెలిచాల సతీష్ గౌడ్, కొండాపూర్ గ్రామ యాదవ సంఘం యువజన నాయకులు జల్లెల్ల నరేష్ యాదవ్, ఇసనవేణి తిరుపతి యాదవ్, పెతిక సంఘం నాయకుడు సుబ్బని రమేష్ వర్మ, గంగపుత్ర సంఘ నాయకుడు అరుగుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదు

**- టీబి సూపర్ వైజర్ మహేష్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదని, దీనికి చికిత్స ఉందని టీబి సూపర్ వైజర్ మహేష్ అన్నారు. టీ బి ముక్తభారత్ కార్యక్రమం జిల్లాలోని బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధి రాకుం డా పలు జాగ్రత్తలు పాటించాలని ప్రజలను కోరారు. క్షయ ప్రాణాంతకం కాదని ట్రీట్మెంట్ చికిత్స కలదని డాక్టర్ల ద్వారా నిరూపితమైందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ టీ మహేందర్, పంచాయతీ కార్యదర్శి సిద్ధం సతీష్ కుమార్, సిహెచ్ఓ శ్రీనివాస్, హెల్త్ స్టాఫ్ మహేష్, శోభన్, వెంకటేష్, మహేందర్, ఎంఎల్ హెచ్పి సౌమ్య, ఏఎన్ఎం జయసుధ, ఆశ కార్యకర్త సునంద, వెలుగొండ ఆశా కార్యకర్తలు చిన్నాపూర్ ప్రజలు పాల్గొనగా వైద్య సిబ్బంది టీ బి పరీక్షలు నిర్వహించారు.

# మాజీ సర్పంచులను వేధించడం ప్రభుత్వానికి తగునా?

## - మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టులు

**సూర్య, హుజురాబాద్**

గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన డబ్బులు ఇవ్వకుండా మాజీ సర్పంచులను ప్రభుత్వం వేధించడం ప్రభుత్వానికి తగునా? అని మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలంలోని పలువురు మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ కేవలం తాము చేసిన పనుల డబ్బులను మాత్రమే అడగడానికి వెళ్లడానికి ప్రయత్నిస్తున్నామని, తమను ప్రతిసారి ముందస్తు అరెస్టుల పేరుతో పోలీస్ స్టేషన్‌లో ఉంచడం, వేధించడం ప్రభుత్వానికి తగునా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం గ్రామపంచాయతి బిల్లులు 153 కోట్లు 10 లక్షల వరకు ఉన్న 9,990 బిల్లులు చెల్లించినట్టు, అలాగే ఎస్డిఎఫ్ గ్రాంట్ 85 కోట్లు



చెల్లించినట్టు పత్రికల ద్వారా ప్రకటించిందని, సర్పంచుల బిల్లులు చెల్లిస్తే ముందస్తు అరెస్టులు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. పంచాయతి కార్యదర్శులు చేసిన చిన్న చిన్న పనుల డబ్బులు చెల్లించారని, అంతే తప్ప మాజీ సర్పంచుల పనుల డబ్బులు కావాలి అన్నారు. గత ప్రభుత్వంలో పని చేసిన వాటికి పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు కమిషన్లు తీసుకొని చెల్లించుచు కిందిస్థాయి గ్రామ స్థాయిలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా ప్రజలకు అందుబాటులోకి వచ్చిన పనులకు బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని అన్నారు. అసలు బిల్లులు చెల్లిస్తారా? చెల్లించరా? అనే గందరగోళ పరిస్థితుల్లో సర్పంచులు మానసిక ఆందోళన చెందుతున్నారని, హెచ్డిఎఫ్ గ్రాంట్ కింద చెల్లించిన 85 కోట్లు గతంలో మేము చేసిన పనులకు కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన పనులకు మాత్రమే చెల్లించారని, ఇది అన్యాయమని అన్నారు. ఎప్పుడో చేసిన పనుల బిల్లులు చెల్లింపులు ఆపి కొత్త పనుల బిల్లులు ఇవ్వడం ఏమిటని, మాజీ సర్పంచులు చేసిన పనులు పనులు కావా అని ఆయన అన్నారు. తమ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. అరెస్టు అయిన వారిలో రాంపూర్ మాజీ సర్పంచ్ చేరాల మనోహర్, ధర్మరాజు పల్లి మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, వెంకట్రావుపల్లి మాజీ సర్పంచ్ తిరుమల, తిరుపతి, కాట్రపల్లి మాజీ సర్పంచులు ఉన్నారు.

# ఆదివాసులపై హత్యాకాండాను అపాలి

## - ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా జగిత్యాలలో శాంతి ర్యాలీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**


ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం ఆదివాసులపై చేస్తున్న హత్యకాండను అపాలని ఐక్య వేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం జగిత్యాలలో వామపక్ష, ప్రజా తంత్ర, అంబేద్కర్ వాదుల, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా నాయకులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఆపరేషన్ కగర్ వెంటనే ఆపాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి కాల్పుల విరమణ ప్రకటించాలని పేర్కొన్నారు. ఆదివాసులపై ఇప్పటివరకు జరిగిన బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని, అలాగే రాజ్యాంగం లోని 5, 6వ షెడ్యూల్ ని అమలుపరిచి




ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అమరుల భౌతిక కాయాలన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వానికి నాయకులు విజ్ఞప్తి చేశారు. జీవించే హక్కు రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కని ప్రాథమిక హక్కులను హరించే ప్రభుత్వాలు ప్రజాస్వామ్యానికి మంచివి కావని ప్రజలకు ఈ వాస్తవాలు తెలియనీయకుండా వారిని మతమౌఢ్యులుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ప్రజలు మేలుకోకపోతే అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను లేకుండా చేయాలని ప్రయత్నిస్తుందని ఈ విషయాల్లో ప్రజలు ప్రశ్నించే గొంతులకు అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, పౌర హక్కుల సంఘం నాయకులు పొన్నం రాజమల్లు, భారత్ బచావో నాయకులు పిట్టల నారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు చింత భూమయ్య, గల్ఫ్ బాధిత సంఘం నాయకులు జిల్లా రవి గౌడ్ ,డి ఎల్ పి ఓ జిల్లా అధ్యక్షులు ఈ ప్రమోద్ కుమార్, ఏఐకేఎంఎస్ నాయకులు గాజంగి రాజేష్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్

**సూర్య జగిత్యాల**




జగిత్యాల పట్టణ 6వ వార్డుకి చెందిన కొలగాని గంగ వెన్నెముక సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా చికిత్సకు అవసరమైన ఆర్థిక సాయానికి సంబంధించి రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసిని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బాధితురాలి కుటుంబానికి అందజేశారు. గంగ ఆరోగ్య పరిస్థితి ని స్థానిక నాయకులు కోలగాని సత్యం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్‌లో శస్త్ర చికిత్స నిమిత్తం సాయం మంజూరు చేసి వారి కుటుంబ సభ్యులకి అందించారు. ఎల్ ఓ సి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యేకి గంగ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలగాని సత్యం,కూతురు రాజేష్,ఓద్ది రామ్మోహన్ రావు, కత్రోజీగిరి, కోటేశ్వర రావు, చిట్ల మనోహర్, శ్రీనివాస్, రవిశంకర్, జంగిలీ శశి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

- సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి
- కరెంట్ ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి భార్యకు రూ. 5 లక్షల చెక్కు అందజేత

**సూర్య కోనరావుపేట(02)**



కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన పంబాల భూమయ్య గతంలో విద్యుత్ షాక్‌కు గురై దుర్మరణం చెందాడు. ఈ ఘటన పై స్పందించిన సెస్ సంస్థ బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. మంజూరైనా చెక్కును మృతుడి భార్య అనితకు మంగళవారం సెస్ వైస్ ఛైర్మన్ దేవరకొండ తిరుపతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .ఇలాంటి దుర్ఘటనల నేపథ్యంలో బాధిత కుటుంబాలను సెస్ సంస్థ ఎప్పుడూ ఆదుకుంటుందని పేర్కొన్నారు. బాధితు కుటుంబాలకు కూడా అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ ప్రతినిధులు బైరగోని మల్లయ్య, షేక్ రహీమ్, సెస్ ఏఈ దివ్య, మాజీ సర్పంచ్ కేంద గంగాధర్, నాయకులు గంగాధర్, తిరుపతి, యుసఫ్, షాదుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మంజూరీ పత్రాల పంపిణి

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రంలోని అక్షయ గార్డెన్‌లో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చేతుల మీదుగా మంజూరీ పత్రాల పంపిణి కార్యక్రమం ఉంటుంది అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలివేరి నారాయణ పత్రిక ప్రకటనలో తెలిపారు.

## గొర్ల కాపరి పిడుగు పాటుతో మృతి

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలోని గొల్లపెల్లి గ్రామానికి చెందిన దాసరి లక్ష్మణ్ (26) అనే గొర్ల కాపారి రేపాక గ్రామ శివారులో పిడుగు పాటుతో మంగళవారం మృతి చెందాడు. పిడుగు పాటుకు మృతుడు వేసుకున్న టి షర్ట్ కొంత ముందు భాగం కాలినట్లు, మృతుని తండ్రి దాసరి మల్లేశం పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై. కే. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఇల్లంతకుంట మాజీ ఎంపిటిసి సభ్యుడు ఓగ్గు నర్సయ్య యాదవ్, గాలిపల్లి యాదవ సంఘం అధ్యక్షులు కోమ శ్రీను,పలువురు నాయకులు మృతదేహాన్ని చూసి చలించిపోయారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్ నాయకులపై పోలీసుల లాఠీ చార్జ్ హేయమైన చర్య

- బిఆర్ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు న్యాయవాది లక్ష్మణ్

**సూర్య కొత్తపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ నివాస క్యాంప్ కార్యాల యంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య జరిగిన తోపులాటలో బిఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు న్యాయవాది కట్టే కోల లక్ష్మణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు గిచ్చి కయ్యం పెట్టుకుంటున్నారని, సిరిసిల్లలో ఉన్న కేటీఆర్ నివాస క్యాంప్ ఆఫీస్ అని, అది ఎమ్మెల్యే కార్యాలయం కాదని, అది కేవలం ఎమ్మెల్యే కోసం నిర్మించు కున్న గృహమేనని అన్నారు. శాసనసభ్యులు నిర్మించుకున్న ఇంటిలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో ఎలా పెడతారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం హేయమైన చర్య అని కట్టెకోల లక్ష్మణ్ పేర్కొన్నారు.

## కొత్తపల్లి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం

**సూర్య కొత్తపల్లి**



కొత్తపెల్లి మండలంలోని రైతు వేదికలో రైతు నేస్తం కార్య క్రమం ద్వారా రైతులకు రాబోవు కాలంలో అనుసరించాల్సిన వివిధ అంశాల గురించి రైతులకు వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసా య అధికారులు మాట్లాడుతూ రైతులు వర్షాకాలంలో పంటలకు సంబం ధించిన పలు సలహాలతో పంటలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు,వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లిలో దురదృష్టవశాత్తు పొలంలో విద్యుత్ షాక్ తగిలి మంగళవారం రెండు గేదెలు మృతి చెందాయి. ఇదే గ్రామానికి చెందిన రైతు కుజ రాంరెడ్డి మేత కోసం తన గేదెలను పొలానికి తీసుకెళ్లాడు. మేత మేస్తున్న సమయంలో పొలంలో కిందపడి ఉన్న విద్యుత్ వైర్లు గేదెలకు తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. రైతు వెంటనే గమనించి ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి విద్యుత్ సరఫరాను నిలిపివేశాడు. దీంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన రెండు గేదెల విలువ సుమారు రూ. 1.30 లక్షల వరకు ఉంటుందని బాధిత రైతు రాంరెడ్డి తెలిపారు. ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నాడు.

# సి.ఓ.ఈ ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయి

**సూర్య కరీంనగర్**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ పాఠశాల/కళాశాల కరీంనగర్(అలుగనూరు) ప్రీమియర్ సి.ఓ.ఈ (Co-ed) ని ఇదేవిధంగా కొనసాగించడం లేదా ఉత్తర తెలంగాణలోని దళిత వర్గాల విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా బాలురకు కేటాయించి, చింతకుంట బాలికల పాఠశాలను ప్రీమియర్ సి.ఓ.ఈ గా మార్చాలని తల్లిదండ్రులు కొత్తగూడెం MLA, CPI(M) తెలంగాణ రాష్ట్ర మండలి కార్యదర్శి కూనంనేని సాంబశివరావుని అభ్యర్థించడం జరిగింది.తల్లిదండ్రులు మాట్లాడుతూ నిరుపేద, గ్రామీణ దళిత వర్గాల విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను చేరువ చేయడానికి కరీంనగర్ C.O.E ని స్థాపించడం జరిగింది, ఈ విద్యా సంస్థ స్థాపించబడిన నాటి నుండి నేటి వరకు అద్భుత ఫలితాలను సాధిస్తూ రాష్ట్రానికే తలమానికంగా నిలిచింది, రాష్ట్ర నలుమూలల నుండి ఈ విద్యాసంస్థలో చదువుకోవడానికి బాలబాలికలు ఎంతో ఆసక్తి చూపుతారు, మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలలోని విద్యార్థులకు కరీంనగర్ సి.ఓ.ఈ



అద్భుత అవకాశంగా మారింది అంతేకాకుండా జాతీయ స్థాయిలో పోటీని తట్టుకునేలా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉత్తర తెలంగాణలోని విద్యార్థులకు ఏకైక అవకాశంగా ఈ పాఠశాల ఉండేది, కానీ అద్భుత ఫలితాలను సాధిస్తూ తెలంగాణ రాష్ట్రానికి ప్రతిష్టను తీసుకొస్తున్న కరీంనగర్ %జ.రా.జు% ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని, ఈ అలుగునూర్/కరీంనగర్ సి.ఓ.ఈ సాధించిన అద్భుత ఫలితాలను ఆదర్శంగా తీసుకునే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో మరికొన్ని పాఠశాలలను సి.ఓ.ఈ లుగా మార్చారని, అందులో భాగంగా ఏర్పడినదే గౌలిదొడ్డి %జ.రా.జు%, ఇలా %జ.రా.జు% లకే మాతృ సంస్థ లాగా ఉన్నటువంటి కరీంనగర్/అలుగునూర్ %జ.రా.జు% ని నేడు నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయి. కావున తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కరీంనగర్ (అలుగునూరు ) ప్రతిభ కళాశాల (సి.ఓ.ఈ) ని కాపాడండి, భవిష్యత్ తరాలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థను బహుమతిగా ఇవ్వండిని వేడుకోవడం జరిగింది, పై విషయాలన్నిటినీ సావధానంగా విన్న సాంబశివరావు సానుకూలంగా స్పందించి ఈ పాఠశాల గత 17 సంవత్సరాలుగా అత్యుత్తమ ఫలితాలను అందిస్తూ తెలంగాణకే వన్నె తీసుకొచ్చిందని తెలంగాణలోనే మొట్టమొదటి సి.ఓ.ఈ అని ఇంతటి ప్రతిష్ట కలిగిన విద్యాసంస్థ పేద పిల్లల భవిష్యత్తు కోసం ఉండాలని ఇట్టి విషయాన్ని వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఈ పాఠశాలను యధావిధిగా కొనసాగించడానికి కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో చాడ వెంకట రెడ్డి, %గూ×ాఖీ% రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి , తల్లిదండ్రులు కర్క తిరుపతి రెడ్డి, కమలాకర్, అశోక్ తదితర విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి.

## - బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**సూర్య కోనరావుపేట**

యువతలో మానసిక ఉల్లాసం పెంచేందుకు క్రీడలు ప్రధాన సాధనమని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. మంగళవారం రోజున కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో బావుసాయిపేట మాజీ సర్పంచ్ కేంద గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కెపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఆటలను వీక్షించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ టోర్నమెంట్‌లో ఫ్రంట్ లైన్ వారియర్స్ జట్టు ప్రథమ బహుమతిని, సుప్రీమ్ స్పాటన్స్ జట్టు ద్వితీయ బహుమతిని పొందాయి. విజేత జట్లకు చల్మెడ ట్రోఫీలు అందజేశారు.టోర్నీ లో అత్యుత్తమ ఆటను ప్రదర్శించిన కాశావేని మహేష్ మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అవార్డ్ అందుకున్నాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,..గెలుపు ఓటములు ఆటలో భాగమే. కానీ వాటిని అంగీకరించే క్రీడాస్ఫూర్తి ప్రతి క్రీడాకారుడిలో ఉండాలని అన్నారు. ఈ విధమైన పోటీల వల్ల యువతలో పాజిటివ్ ఆలోచనలు, సహనశీలత పెరుగుతాయి అని పేర్కొన్నారు.( కీడలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు కేందే గంగాధర్‌ను, తీగల వెంకటేశ్వర్లు లను అభినందించారు.కెపిఎల్ టోర్నీ స్పాన్సర్ కేందే గంగాధర్ మాట్లాడుతూ... యువత చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందన్నారు. మండల కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పడడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ ఛైర్మన్ దేవరకొండ




తిరుపతి, సింగిల్ విండో వైస్ ఛైర్మన్లు భూమరెడ్డి, కాశవేని మహేష్, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ సర్పంచులు గోపు పర్శరాములు, మంతెన సంతోష్, వంశీ, శ్రీనివాస్, కాదాసు సంతోష్,నాయకులు సింగం ప్రసాద్,లక్ష్మణ్, మహేందర్, మల్లేశం, జీవన్ గౌడ్, చెకుట మల్లేశం, శివతేజ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రామాణిక విద్య

## - 200 కోట్లతో ఐఆర్ఎస్ సి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ - ప్రభుత్వ విప్ 'ఆది' కృషితో సాకారం

## - విద్యార్థులు, ప్రజల హర్షం

**సూర్య, వేములవాడ: 3**

రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన, సామన్య, మధ్యతరగతి పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మాణం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ నియోజకవర్గానికి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లడుతూ ప్రభుత్వం నిర్మాణం చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల మాదిరిగా దేశంలో ప్రైవేటు విద్యా సంస్థలు కూడా ఉండవన్నారు. సుమారు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో అద్భుతమైన క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, అందులో విద్యా బోధన చేసే ఉపాధ్యాయులకు కూడా అక్కడే వసతి కల్పించడానికి గృహ సముదాయాన్ని నిర్మిస్తామన్నారు. విద్యార్థులకు అన్ని వసతులతో పాటు సాంకేతికంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ విద్యా బోధన చేయడానికి డిజైన్ ఉంటుదని పేర్కొన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు



కావలసిన ల్యాబ్స్, లైబ్రరీ తో పాటు మినీయాప్ థియేటర్ కూడా ఉండేలా డిజైన్ చేసిన ఈ రెసిడెన్షియల్ పాఠశాలలు పేద, బడుగు, బలహీనవర్గాల, కుటుంబాలకు, ప్రయివేటు విద్యాసంస్థల్లో లక్షలకు లక్షల రూపాయల ఫీజులు చెల్లించలేని వారికి ఉపయోగపడుతాయన్నారు. ఈ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రపంచంతో పోటీపడేలా సిలబస్‌ను కూడా రూపొందిస్తున్నట్టు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన ఒకటే పేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేయాలి, ఆ దిశగా పని చేస్తున్నామని పేర్కొన్నారు.




# ఘనంగా పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**

దేశ తొలి మాజీ ప్రధాని స్వర్గీయ పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని సవరణ్ స్ట్రీట్ నెహ్రూ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు మల్లేశం, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్, ఇతర నేతలు హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నగరంలోని సవరణ్ స్ట్రీట్ నెహ్రూ చౌక్ వద్ద నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ ,మాజీ కార్పొరేటర్లు సరళ ప్రసాద్, నడిపెల్లి అశోక్ రావు ఇతర ముఖ్య నేతలు హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడంతోపాటు పాత నెహ్రూ విగ్రహం ఉన్న స్థానంలో త్వరలో సుడా నిధులతో ఏర్పాటు చేయనున్న నూతన కాంస్య విగ్రహ స్థల పరిశీలన చేయడం జరిగింది.ఈ కార్యక్రమాలలో నాయకులు ఎండి తాజ్ పులి ఆంజనేయులు గౌడ్ గుండాటి శ్రీనివాస్ రెడ్డి పడిశెట్టి భూమయ్య నిహాల్ అహ్మద్ ఎలగందుల మల్లేశం బొబ్బిలి విక్టర్ వంగల విద్యాసాగర్ చింతల్ కిషన్ దన్నా సింగ్ రామిడి రాజిరెడ్డి మూల జయపాల్ దండి రవీందర్ మాదాసు శ్రీనివాస్ కంకణాల అనిల్ కుమార్ గుప్తా కుంభాల రాజకుమార్ పర్వత మల్లేశం ముల్కల కవితాయోన శ్రీరాముల రమేష్ పర్దాల లింగమూర్తి కొల గాని అనిల్ జ్యోతి రెడ్డి అందె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన నాగి శేఖర్

**సూర్య కొత్తపల్లి**



బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల తారక రామారావును మర్యాద పూర్వ కంగా కలిసినట్లు బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయ కులు నాగశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బి.ఆర్ పార్టీ నాయకులు నాగిశేఖర్ మాట్లాడుతూ కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న వివిధ అంశాలను చర్చించినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఆయన అనుచరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామగిరి మండలంలో తాజా మాజీ సర్పంచుల అరెస్ట్

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలంలోని తాజా మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు అడిగినందుకు ఇవ్వకపోగా అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పెద్దపల్లి జిల్లా సర్పంచుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండవేన ఓదెల యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి గ్రామ సర్పంచుల తోనే సాధ్యమైందని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం మరి సర్పంచులు గ్రామాన్ని తీర్చిదిద్దే భాగంలో అప్పుచేసి మరి గ్రామాల అభివృద్ధికి తోడ్పడునట్టు అందించిన గ్రామ సర్పంచుల కుటుంబాలు చిన్న భిన్నంగా మారాయన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గత సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే రిలీజ్ చేయాలని, స్థానిక సంస్థల మీద ఈ భారత రాజ్యాంగం మీద ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే దానికి నిదర్శనం సర్పంచుల పదవీకాలం అయిపోయి 16 నెలలు గడుస్తున్న ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు అయితలేదన్నారు. మాది ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసమే ఈ ప్రభుత్వం ఏర్పడిందని, మేము ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాపాలకులం అని అన్నారు. ఇప్పటికైనా స్థానిక సంస్థలు నిర్వహించి మీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామగిరి మండల సర్పంచుల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు పాశం ఓదెలు యాదవ్ అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

# మాజీ సర్పంచుల అక్రమ అరెస్టు రేవంత్ సర్కారు పైశాచిక ఆనందం

**- రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు దుమ్మ అంజయ్య**

**సూర్య చందుర్తి**

మాజీ సర్పంచుల అక్రమ అరెస్టు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనంద పైశాచికమని రాజన్న సిరిసిల్ల జిల్లా తాజా మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చందుర్తి మండల రామన్నపేట గ్రామతాజా మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య మంగళవారం రోజున అరెస్ట్ అయిన సందర్భంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లుల గురించి రాజ్ భవన్ లో జరిగే ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చే రాష్ట్ర తాజా మాజీ సర్పంచ్ల సంఘం పిలుపుమేరకు



కార్యక్రమాన్ని చేపడతారు అన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వము అర్ధరాత్రి నుంచే రాష్ట్రవ్యాప్తంగా తాజా మాజీ సర్పంచులను అరెస్టు చేయించడం గృహనిర్బంధం చేయడము రేవంత్ రెడ్డి సర్కార్ యొక్క ఆనంద పైశాచికమని ఈ సందర్భంగా అన్నారు.

పెండింగ్ బిల్లులు రాక అప్పులకూరల్లో చిక్కుకుపోయిన తాజా మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చీమకుట్టినట్లు కూడా అనిపిస్తే లేదని వెంటనే పెడ్డింగ్ బిల్లులను చెల్లించి మాజీ సర్పంచులను ఆదుకోవాలని అరెస్ట్ అయిన మాజీ సర్పంచులను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా అన్నారు.అరెస్టు అయిన వారిలో చందుర్తి గ్రామ మాజీ సర్పంచ్ భర్త సిరికొండ శ్రీనివాస్ ఉన్నారు.

## మర్యాదపూర్వకంగా నూతన ఎమ్మార్వో ను కలిసిన యూత్ కాంగ్రెస్



**సూర్య, వీణవంక**

యుత్ కాంగ్రెస్ ఆధ్వర్యం లో నూతనంగా విచ్చేసిన ఎమ్మార్వో రజితను మర్యా ద పూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజే యడం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చే వారికి సకాలంలో న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం సురేందర్ రెడ్డి, ఉపాధ్యాక్షులు గంధం బాలాస్వామి, ప్రధాన కార్యదర్శి సాగంటి చంద్ర శేఖర్, దాసారపు రాకేష్, సెక్రటరి ఓరెం అఖిల్, యువజన నాయకులు ఆవాల రామకృష్ణ, మడ్డి కిషోర్, మురహరి అజయ్, చింతల గణేష్, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్, దాసారపు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సహకారంతో రూ.18 లక్షలు చెల్లించిన సింగరేణి

**-11 కెవి విద్యుత్ వైర్లు తొలగింపుకు**

**-మాజీ ఎంపీటీసీ ఏలువాక ఓదెలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సింగిరెడ్డిపల్లి లో 11 కెవి విద్యుత్ వైర్లు తొలగింపుకు సింగరేణి ఆర్జీ-1 యాజమాన్యం రూ. 18 లక్షలు చెల్లించడం జరిగిందని జల్లారం మాజీ ఎంపిటిసి ఏలువాక ఓదెలు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోడేటి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతల చంద్రయ్య, మల్లెపల్లి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. సింగిరెడ్డిపల్లి లో కొత్తగా నిర్మించుకున్న గృహాలకు అడ్డుగా 11 కెవి విద్యుత్ వైర్లు ఉన్నాయని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, వెంటనే మంత్రి స్పందించి ఆర్జీ-1 జిఎం కి, మంథని విద్యుత్ డిఈ కి వెంటనే 11 కేవీ విద్యుత్ లైన్ తొలగించాలని లెటర్ ద్వారా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. జిఎం ఎలక్ట్రిసిటీ విద్యుత్ అధికారులకు ఎస్టిమేషన్ వేయాలని కోరడం జరిగిందని, ఇందుకు గాను విద్యుత్ అధికారులు 18 లక్షల ఎస్టిమేషన్ వేసి ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్జీ-1 జిఎం దొనకొండ లలిత్ కుమార్ అట్టి డబ్బులు విద్యుత్ శాఖకు డిపాజిట్ చేయడం జరిగిందని తెలిపారు. సింగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలిపారు.

## రామగిరి మండలం లో సోషల్ ఆడిట్ నిర్వహణ

**-ఎంపిడివో బద్రి శైలజ రాణి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లో మంగళవారం నుంచి జూన్-03వ తేదీ వరకు సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో బద్రి శైలజ రాణి తెలిపారు. 29వ తేదిన లద్నాపూర్ లో, 30వ తేదీన ముస్త్యాల, సుందిళ్ల, జల్లారం లలో, 31వ తేదీన కల్వచెర్ల, రత్నాపూర్, ఆదివారంపేట, పెద్దంపేట, బుధవారంపేట, జూన్-02వ తేదీన చందనాపూర్, నవాబ్ పేట, వెంకట్రావుపేట, పన్నూర్, జూన్-03వ తేదీన బేగంపేట, రాజాపూర్, లొంకకేసారం, నాగేపల్లి గ్రామాలలో సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్ల పట్టివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందని రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ తెలిపారు. మధ్యాహ్నం సమయంలో సిద్ధపల్లి వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా రెండు టిప్పర్లు మట్టి లోడుతో రాగా తనిఖీ చేయగా మట్టికి సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో డ్రైవర్లను విచారించామని తెలిపారు. వాళ్ల యజమాని అయినటువంటి మహమ్మద్ జాఫర్ ఆదేశాలు మేరకు మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని సరస్వతి పంప్ హౌస్ దగ్గర నుండి రాఘవపూర్ లోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నామని చెప్పడంతో లారీలను మరియు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని యజమాని జాఫర్ పై, ఇద్దరు డ్రైవర్ల పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# పిడుగు పాటుతో గేదె మృతి

**సూర్య గంగాధర**

గంగాధర మండలం కాసారం గ్రామంలో పిడుగు పాటుతో గేదె మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాల ప్రకారంగా గంగాధర మండలం కాసారం గ్రామానికి పెద్దిపెల్లి తిరుపతి గేదె పిడుపాటు గురై మృతి చెందినట్లు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఈదురు గాలితో కూడిన వర్షం పడుతూ ఒక్కసారిగా గేదె పై పిడుగు పడడంతో అక్కడికక్కడే Risk చెందినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని భాధిత రైతు గ్రామస్తులు
కోరారు.

## ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు సీతారాం జిందాల్ ఫౌండేషన్ చేయుత

**సూర్య- కోరుట్ల రూరల్**

పట్టణంలోని లోని శ్రీ అరుణో దయ డిగ్రీ కళాశాలలో ఇంట ర్, డిగ్రీలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సీతారామ్ జిందాల్ ఫౌండేషన్ వారు అర్హులైన మరియు మెరిటోరియస్ విద్యార్థులకు ఆర్థికంగా సహాయం చేయడానికి రూపొందించిన మెరిట్ కమ్ మీన్స్ ఆధా రిత స్కాలర్షిప్ పథకం ద్వారా వచ్చిన చెక్కులను విద్యార్థులకు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్,ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థును అభినందించారు రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహి ంచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్ , ప్రిన్సిపల్ పోతాని నవీన్ కుమార్ అధ్యాపకులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రంగపేటలో ఉచిత పశు వైద్య శిబిరం

**సూర్య సారంగాపూర్**

ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ప ర్సన్ లావణ్య ఆధ్వ ర్యంలో ధర్మపు రి పశు వైద్య సిబ్బంది సహకారంతో మంగళ వారం సారంగాపూర్ మండలం లోని రంగపేట గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సారంగాపూర్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ జనగాం సునీల్ మాట్లా డుతూ పశుపోషణ పశుగ్రాస పెంపకం ఉపయోగాలు ఖనిజ లవణ మిశ్రమం ఆవశ్య కత గురించి వివరించారు. అధిక పాల దిగుబడి రావడానికి అనుసరిం చాల్సిన యాజ మాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ఇతర ఆరోగ్య సమస్యలు కలిగిన పశువులను పరీక్షించి ఉచితంగా మందు లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 200 పశువులకు చికిత్స చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు రామడుగు రవి, ఏనుగు జోగి రెడ్డి, తాండ్ర అశోక్ రావు, గీతాంజలి విజయ్, కాసెట్టి రాజేష్, పశు వైద్య సిబ్బంది పంచాయతీ కార్యదర్శి పల్లవి మాజీ సర్పంచ్ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్ర రెడ్డి ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆశాడి హరీష్ ,మాజీ ఎంపిటిసి విమల సుధాకర్, మార్కెట్ కమిటీ ఇన్చార్జి కార్యదర్శి వెంకట్ నర్సయ్య పాల్గొన్నారు.

## 29నుండి ఇంటర్ సప్లిమెంటరీ మూల్యాంకనం

**- జిల్లా ఇంటర్ విద్యా అధికారి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల. జవాబు పత్రాల మూల్యాంకనం ఈనెల 29వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజే శారు. ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్, ఫిజిక్స్, ఎకనామిక్స్ సబ్జెక్ట్ ల మూల్యాంకనం విధులలో పాల్గొనేందుకు గాను ప్రభుత్వ, ఎయిడెడ్, మోడల్, అన్ని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల లో పని చేస్తున్న ఆయా సబ్జెక్ట్ ల లెక్చరర్ ల ఆర్డర్ కాపీలు కళాశాల లాగిన్ లలో నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని తెలియజేశారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ప్రిన్సిపాల్ లు మూల్యాంకన విధుల్లో పాల్గొనేందుకు వీలుగా అధ్యాపకులను రిలీవ్ చేయనట్లయితే ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు.అధ్యాపకుల ఆర్డర్ కాపీలను ఇంటర్ బోర్డు ఆయా కళాశాల లాగిన్లలో నుండి వెంటనే తమ అపాయింట్మెంట్ ఆర్డర్లను డౌన్లోడ్ చేసుకొని 29వ తేదీన ఉదయం పది గంటలకు నిజామాబాద్ ఖిల్లా బాలుర జూనియర్ కళాశాల వద్ద మూల్యాంకన కేంద్రంలో అధ్యాపకులు రిపోర్టు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, ఆయా గురుకుల కళాశాల ల ప్రిన్సిపాల్ లు వెంటనే అధ్యాపకులను రిలీవ్ చేయాలని ఆదేశించారు. నాట్ అప్పాయింట్డ్ లిస్టులో ఉన్న అధ్యాపకుల ను కూడా మూల్యాంకనం విధుల్లోకి తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు

## విత్తనాలు పరిశీలించిన మండల వ్యవసాయ అధికారిని

**సూర్య రాజంపేట**




రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాల్సిన బాధ్యత విత్తన డీలర్లపై ఉందని, కల్తీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి శృతి హెచ్చరించారు. ఈ రోజు రాజంపేట మండలంలోని పలు విత్తన దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీడ్ డీలర్ల స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల రికార్డులు పరిశీలించారు. డీలర్లు తెచ్చుకున్న విత్తన స్టాక్స్ను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలి. రైతులకు అమ్మిన విత్తనాల రసీదు తప్పనిసరిగా ఇవ్వాలి. ఆ రసీదుపై డీలర్ మరియు రైతు సంతకాలు ఉండాలని సూచించారు. విత్తనాలపై ఏవైనా ఫిర్యాదులు వచ్చినట్లయితే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులకు విజ్ఞప్తి..ఎప్పుడూ లైసెన్స్ ఉన్న షాపుల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలి. నైరుతి రుతుపవనాలు ముందుగా రావచ్చు కాబట్టి తొందరపడి నాణ్యతలేని విత్తనాలు తీసుకోవద్దు. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. తీసుకున్న బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచాలి. ఎవరైనా డీలర్లు అడ్వాన్స్ తీసుకొని రసీదు ఇవ్వకుండా ఉంటే వెంటనే వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వాలి.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలు విజయవంతం చేయాలి

**- తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్**

**సూర్య కోరుట్ల రూరల్**

కోరుట్ల నియోజక వర్గంలోని ,కోరుట్ల నియోజకవర్గ కేం ద్రంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తేదీ: 28-5-2025 బుధవారం రోజున ఉదయం 9 గంటల 45 నిమిషాలకు టిడిపి జెండా ఎగరవేసిన అనంత రం, కేక్ కట్ చేసిన అనంతరం, స్వీట్ పంపిణీ చేసిన అనంతరం, కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో టిడిపి జెండా ఎగరవేసి అనంతరం, నిరుపేదలకు పండ్లు పంపిణీ అనంతరం, ఇబ్రహీంపట్నం మండలం వేముల కుర్తిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ సమర్పించి అనంతరం స్వీట్ పంపిణీ చేసి, మెట్పల్లి పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్లో పండ్ల పంపిణీ చేసి అనంతరం ,వెంకట్రావుపేట్ ఎన్టీఆర్ విగ్ర హానికి పూలదండ సమర్పించి స్వీట్ పంపిణీ కార్యక్రమం కలదు. కావున నియోజకవర్గంలోని వివిధ మండలాల టిడిపి నాయకులు, తెలుగు యువత నాయకులు, టిడిపి క్రియాశీల కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, మహిళ లు అందరు కలిసి ఈ ప్రోగ్రాంని విజయవంతం చేయాలని ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు.